# అఖండ భూమి
AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక

ప్రచురణ : కర్నూలు,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 04 సంచిక : 02 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజిలు : 08 సోమవారం 23-02-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,




ఏఐసీసీ అంటే 'యాక్టింగ్ ఈజ్ కాంగ్రెస్ కల్చర్': బండి సంజయ్



నా కుమారుడి వ్యాఖ్యలను వక్రీకరించారు: జేసీ ప్రభాకర్ రెడ్డి



కాంగ్రెస్ కార్యకర్తల నిరసన

## దిగ్భ్రాంతి కలిగించింది

- ఏఐ సదస్సులో యూత్ కాంగ్రెస్ ఆందోళనపై మంత్రి లోకేశ్ ఆగ్రహం
- దేశ ప్రతిష్ఠ దెబ్బతీసేలా వ్యవహరించారని తీవ్ర విమర్శ
- ప్రతిష్టాత్మక వేదికలను రాజకీయాలకు వాడుకోవడం సరికాదన్న లోకేశ్
- ఆవిష్కరణలపై దృష్టిపెట్టి దేశాన్ని నిర్మించుకోవాలని పిలుపు

అమరావతి: ఢిల్లీలో నిన్న "ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026"లో యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు సృష్టించిన గందరగోళంపై మిగతా.. 2లో

ఈ నెల 26 నుంచి జనసేన

## ఉద్యమి సభ్యత్వాలు..

నాదెండ్ల మనోహర్ కీలక సూచనలు



- పార్టీ నేతలతో నాదెండ్ల మనోహర్ టెలీకన్ఫరెన్స్
- క్షేత్రస్థాయిలో భారీగా సభ్యత్వాలు చేయించాలని సూచన
- జెన్ జీని పార్టీకి దగ్గర చేయాలన్న నాదెండ్ల

# సూపర్ సిక్స్ కార్యక్రమాన్ని సూపర్ హిట్ చేసి చూపించాం

ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రస్థానం

- దేశంలో ఏ రాష్ట్రం ఏపీకి దరిదాపుల్లో లేనంత సంక్షేమాన్ని అందిస్తున్నాం
- ఘన వ్యర్థాల సేకరణ కోసం స్వచ్ఛ రథాన్ని, ఈ-ఆటోలను ప్రారంభించిన చంద్రబాబు
- ప్రజలకు మెరుగైన జీవనం అందిస్తామని హామీ
- 561 స్వయం సహాయక సంఘాలకు రూ. 100.14 కోట్ల చెక్కు అందజేత



అమరావతి: సంక్షేమ పథకాల అమలులో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందని, ఏ రాష్ట్రం కూడా ఏపీకి దరిదాపుల్లో లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. పల్నాడు జిల్లా వినుకొండలో శనివారం జరిగిన 'స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. తాము ప్రకటించిన సూపర్ సిక్స్ కార్యక్రమాన్ని సూపర్ హిట్ చేసి చూపించామని, ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటామని ఆయన పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా స్వచ్ఛాంధ్ర మిగతా.. 2లో

# హైదరాబాద్‌లో వార్ రూమ్ నిర్వహిస్తాం..

తెలంగాణలో ఏఐ స్టార్టప్ విలేజ్ ఏర్పాటుకు సిద్ధంగా ఉన్నాం

- ఏఐ వినియోగం, నియంత్రణ తదితరాల కోసం ప్రత్యేక వ్యవస్థ అవసరం
- కేంద్రం, రాష్ట్రాల సమన్వయంతో జాతీయ 'ఏఐ వార్ రూమ్'ఏర్పాటు చేయాలి



న్యూఢిల్లీ: ప్రపంచ ఏఐ పోటీ ఇప్పటికే ప్రారంభమైందని, కొన్ని దేశాలు, కంపెనీలు ముందంజలో ఉన్నాయని సీఎం చెప్పారు. గత పారిశ్రామిక విప్లవాల సమయంలో జరిగిన అవకాశ నష్టాలను గుర్తు చేస్తూ, ఈసారి భారత్ అలాంటి తప్పిదం చేయకూడదని హెచ్చరించారు. సేవలు, సాఫ్ట్‌వేర్ రంగాల్లో విజయం సాధించిన భారత్, ప్రపంచ స్థాయి కోర్ టెక్నాలజీ ఉత్పత్తుల్లో కూడా నాయకత్వం వహించాలని సూచించారు. ప్రస్తుతం యావత్ ప్రపంచాన్ని ప్రభావితం చేస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో భారత్ ముందంజలో నిలవాలంటే కేంద్ర ప్రభుత్వంలో ప్రత్యేక ఏఐ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని మిగతా.. 2లో

## అగ్రి షో వంటి కార్యక్రమాలు ప్రభుత్వం నిర్వహిస్తే మేలు జరుగుతుంది: హరీశ్ రావు



- ఎన్టీఆర్ మైదానంలో ఏర్పాటు చేసిన అగ్రి షోను సందర్శించిన హరీశ్ రావు
- తెలంగాణలో యూరియా కొరతను నివారించాలని డిమాండ్
- రైతులకు ఆధునిక పరికరాలను సబ్సిడీపై ఇవ్వాలని డిమాండ్

ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026...

## న్యూఢిల్లీ డిక్లరేషన్‌కు 88 దేశాల ఆమోదం




- ఏఐపై ప్రపంచ ఏకాభిప్రాయం
- సర్వజన హితాయ, సర్వజన సుఖాయ' స్ఫూర్తితో డిక్లరేషన్ రూపకల్పన
- ఏడు కీలక స్తంభాల ఆధారంగా ఏఐపై అంతర్జాతీయ సహకారానికి పిలుపు
- ఆర్థిక వృద్ధి, సామాజిక శ్రేయస్సు కోసం ఏఐని ఉపయోగించాలని తీర్మానం

ఢిల్లీ: ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో అంతర్జాతీయ సహకారానికి సంబంధించి భారత్ కీలక ముందడుగు వేసింది. న్యూఢిల్లీ వేదికగా జరిగిన మెగా 'ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ మిగతా.. 2లో

## పీఎస్ఎల్వీ వైఫల్యంపై ఉన్నతస్థాయి దర్యాప్తు.. కమిటీని నియమించిన కేంద్రం



- ప్రధాని మాజీ ప్రధాన శాస్త్రీయ సలహాదారు విజయరాఘవన్ నేతృత్వంలో విచారణ
- గత నెలలో విఫలమైన రాకెట్ ప్రయోగంపై దర్యాప్తు

## ఏఐ సమ్మిట్ లో షర్ట్‌లెస్ నిరసన.. చొక్కాలేని గాంధీజీ ఫొటోతో సమర్థించుకున్న యూత్ కాంగ్రెస్





- భారత్ మండపంలో యూత్ కాంగ్రెస్ షర్ట్‌లెస్ నిరసన
- ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసిన కార్యకర్తలు
- నిరసనను సమర్థించుకుంటూ చొక్కాలేని గాంధీజీ ఫొటోతో పోస్ట్

# పరీక్షలు ఉన్నాయని ఆందోళన వద్దు

ఇంటర్ విద్యార్థులకు కవిత సూచన

- ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్ష రాయాలని సూచన
- పరీక్షలు బాగా రాయలేననే ఆందోళన వద్దన్న కవిత
- పరీక్షలు అనేవి పూర్తి జీవితంలో చిన్న అంశమని వ్యాఖ్య



హైదరాబాద్: తెలంగాణలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ఈ నెల 25వ తేదీ నుంచి జరగనున్నాయి. మిగతా.. 2లో

## కాంగ్రెస్ నేతలు బట్టలు విప్పి తిరగడం దారుణం

- ఇలాంటి పనులు దేశ ప్రతిష్టకు నష్టం కలిగిస్తాయని వ్యాఖ్య
- టెక్నాలజీని ప్రజల మేలు కోసమే వినియోగిస్తామన్న ముఖ్యమంత్రి
- విశాఖలో గూగుల్ డేటా సెంటర్, అమరావతిలో క్వాంటం కంప్యూటర్ ఏర్పాటు



అమరావతి: ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు కాంగ్రెస్ పార్టీపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ఢిల్లీలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సదస్సులో మిగతా.. 2లో

## భివాండి కోర్టులో రాహుల్ గాంధీకి ఊరట

బెయిల్ మంజూరు చేసిన న్యాయస్థానం




- 2014లో ఆరెస్సెస్‌పై తీవ్ర ఆరోపణలు చేసిన రాహుల్ గాంధీ
- ఫిర్యాదు చేసిన ఆరెస్సెస్ కార్యకర్త రాజేశ్

కాంగ్రెస్‌లో ఏ లిస్టులూ ఉండవ్..

## కేవలం మెరిట్ లిస్టే

" మోతీలాల్ నెహ్రూ దేశం కోసం రూ.వేల కోట్ల ఆస్తులను త్యాగం చేశారు



- జవహర్‌లాల్ నెహ్రూ దేశం కోసం ఎన్నో ఏళ్లు జైలులో ఉన్నారు
- ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ ఈ దేశం కోసం ప్రాణాలు అర్పించారు
- కాంగ్రెస్‌లో తొలి నుంచి భిన్నాభిప్రాయాలు వెలువరించే స్వేచ్ఛ ఉంది
- వారిని వేధించే సంస్కృతి పార్టీలో లేదు

అఖండ భూమి

సోమవారం 23-02-2026

### పీఎస్ఎల్వీ వైఫల్యంపై ఉన్నతస్థాయి దర్యాప్తు..

## కమిటీని నియమించిన కేంద్రం

ఢిల్లీ: భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) ఇటీవల చేపట్టిన పీఎస్ఎల్వీ-సీ62 రాకెట్ ప్రయోగం విఫలం కావడంపై కేంద్ర ప్రభుత్వం ఉన్నతస్థాయి విశ్లేషణ కమిటీని ఏర్పాటు చేసింది. ప్రధానికి గతంలో ముఖ్య శాస్త్రీయ సలహాదారుగా పనిచేసిన కె. విజయరాఘవన్ ఈ కమిటీకి ఛైర్మన్‌గా, ఇస్రో మాజీ ఛైర్మన్ డాక్టర్ ఎస్. సోమనాథ్ కో-ఛైర్మన్‌గా వ్యవహరించనున్నారు. ఈ ఏడాది జనవరి 12న శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్) నుంచి పీఎస్ఎల్వీ-సీ62 రాకెట్‌ను ప్రయోగించిన విషయం తెలిసిందే. అయితే, మూడో దశ సాలిడ్ మోటారులో సాంకేతిక సమస్య తలెత్తడంతో ప్రయోగం విఫలమైంది. ఈ ఘటనలో డీఆర్‌డీఓకు చెందిన కీలకమైన 'అన్వేష' ఉపగ్రహంతో పాటు మొత్తం 16 ఉపగ్రహాలు కక్ష్యలోకి చేరలేదు. పీఎస్ఎల్వీ రాకెట్ వరుసగా రెండోసారి విఫలం కావడంతో కేంద్ర ప్రభుత్వం ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణిస్తోంది. గతంలో 2025 మే నెలలో ప్రయోగించిన పీఎస్ఎల్వీ-సీ61 కూడా దాదాపు ఇలాంటి కారణాలతోనే విఫలమైంది. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం తాజా వైఫల్యంపై దర్యాప్తునకు ప్రత్యేక కమిటీని నియమించింది. ఈ కమిటీ సభ్యులు ఇప్పటికే శ్రీహరికోటలోని షార్ కేంద్రాన్ని, తిరువనంతపురంలోని విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్‌ను సందర్శించి విచారణ ప్రారంభించారు. ఈ కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా భవిష్యత్తులో చేపట్టే ప్రయోగాలపై ఇస్రో నిర్ణయం తీసుకోనుంది.

## భివాండి కోర్టులో రాహుల్ గాంధీకి ఊరట

ఢిల్లీ: 2014 నాటి పరువు నష్టం కేసులో మహారాష్ట్రలోని భివాండి కోర్టులో లోక్ సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీకి ఊరట లభించింది. ఆయనకు కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఆరెస్సెస్‌పై నాడు చేసిన వ్యాఖ్యలకు గాను ఆయనపై మహారాష్ట్రలో కేసు నమోదైంది. ఈ కేసుపై కోర్టులో జరిగిన విచారణకు రాహుల్ గాంధీ ఈరోజు హాజరుకాగా, బెయిల్ లభించింది. 2014 లోక్ సభ ఎన్నికల సమయంలో మహారాష్ట్రలోని సోనాలే గ్రామంలో జరిగిన ర్యాలీలో ఆరెస్సెస్‌పై రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. మహాత్మా గాంధీ హత్య వెనుక ఆరెస్సెస్ హస్తం ఉందని అన్నారు. అయితే రాహుల్ గాంధీ వ్యాఖ్యలు ఆరెస్సెస్ ప్రతిష్ఠను దెబ్బతీసేలా ఉన్నాయని పేర్కొంటూ ఆరెస్సెస్ కార్యకర్త రాజేశ్ కోర్టులో ఫిర్యాదు చేశారు.

### ఏఐ సమ్మిట్ లో షర్ట్‌లెస్ నిరసన.. చొక్కాలేని గాంధీజీ ఫొటోతో సమర్థించుకున్న యూత్ కాంగ్రెస్

ఢిల్లీ: ఇండియా-ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026లో యూత్ కాంగ్రెస్ సభ్యులు చేపట్టిన షర్ట్‌లెస్ నిరసనపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తగా, ఆ సంస్థ ఇప్పుడు తమ చర్యను వినూత్నంగా సమర్థించుకుంది. మహాత్మా గాంధీ ఫొటోను సోషల్ మీడియాలో పంచుకుంటూ తమ నిరసన సరైనదేనని చెప్పే ప్రయత్నం చేసింది. ఢిల్లీలోని భారత్ మండపంలో జరిగిన ఇండియా-ఏఐ సమ్మిట్‌లో పలువురు యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు ఈ నిరసనకు దిగారు. దేశంలో పెరిగిపోతున్న నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, ఇండో-యూఎస్ వాణిజ్య ఒప్పందం వంటి అంశాలపై ప్రధాని మోదీకి, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా వారు నినాదాలు చేశారు. సదస్సు జరుగుతున్న ప్రాంగణంలోనే తమ చొక్కాలు విప్పి, (ప్రధాని రాజీపడ్డారు)" అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఇండియా ఏఐ సమ్మిట్ డిస్‌ప్లే బోర్డు ముందు నిలబడి ఫొటోలు తీయడంతో కొంత గందరగోళం ఏర్పడింది. అంతర్జాతీయ ప్రతినిధులు హాజరైన ఈ సదస్సులో కాంగ్రెస్ పార్టీ దేశ ప్రతిష్ఠను దెబ్బతీసే ప్రయత్నం చేసిందని బీజేపీ, ఎన్డీఏ నేతలు తీవ్రంగా విమర్శించారు. ఈ నేపథ్యంలో, యూత్ కాంగ్రెస్ తమ అధికారిక ఎక్స్ ఖాతాలో స్పందించింది. 'షర్ట్‌లెస్ కాంగ్రెస్' అనే ట్యాగ్‌తో ఉన్న గాంధీజీ చిత్రపటాన్ని షేర్ చేస్తూ, "మేము గాంధీజీ వారసులం, షర్ట్‌లెస్ అయినా ఫర్వాలేదు" అని హిందీలో రాసుకొచ్చింది. నిరసనకారులను భద్రతా సిబ్బంది వెంటనే అదుపులోకి తీసుకుని సదస్సు ప్రాంగణం నుంచి బయటకు పంపించారు. ప్రపంచస్థాయి సదస్సులో ప్రచారం కోసమే కాంగ్రెస్ ఈ చర్యకు పాల్పడిందని అధికార పక్షం ఆరోపిస్తుండగా, ప్రజాస్వామ్యంలో ఇది నిరసన తెలిపే హక్కులో భాగమేనని విపక్ష నేతలు వాదిస్తున్నారు.

### అగ్రి షో వంటి కార్యక్రమాలు ప్రభుత్వం నిర్వహిస్తే మేలు జరుగుతుంది: హరీశ్ రావు

హైదరాబాద్: రైతుబడి అగ్రి షో వంటి కార్యక్రమాలను ప్రభుత్వం నిర్వహిస్తే రైతులకు మేలు జరుగుతుందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ మైదానంలో ఏర్పాటు చేసిన అగ్రి షోను ఆయన సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ, తెలంగాణలో యూరియా కొరతను నివారించాలని డిమాండ్ చేశారు. రైతులకు ఆధునిక పరికరాలను సబ్సిడీపై ఇవ్వాలని అన్నారు. సాగు పనిముట్లకు రాయితీపై రైతుల పక్షాన అసెంబ్లీలో చర్చిస్తామని హరీశ్ రావు వెల్లడించారు. అగ్రి వంటి కార్యక్రమాలు రైతులకు అన్ని రకాలుగా దోహదపడుతాయని అన్నారు. ఈ అగ్రి షో కార్యక్రమంలో రైతుబడికి చెందిన రాజేందర్ రెడ్డి మాజీ మంత్రి హరీశ్ రావుపై ప్రశంసలు కురిపించారు. హరీశ్ రావు మంత్రిగా ఉన్న సమయంలో స్వయంగా తనకు ఫోన్ చేసి సాగర్‌లో స్థానిక పరిపాలన లేకపోవడం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, దీని మీద వార్తలు రాస్తే దాని ఆధారంగా చర్యలు తీసుకుంటానని తనకు చెప్పారని గుర్తుచేసుకున్నారు. అప్పుడు నాగార్జున సాగర్ ప్రాజెక్టు కింద పాలన ఉండేదని అన్నారు. ఆ సమయంలో తాను రెండు మూడు వార్తలు రాశానని, మిగతా మీడియా కూడా స్పందించి వార్తలు రాసిందని అన్నారు. వాటి ఆధారంగా హరీశ్ రావు నాగార్జున సాగర్‌ను మున్సిపాలిటీగా చేసి స్థానిక పాలన జరిగేలా చేశారని గుర్తు చేసుకున్నారు.

### ఈ నెల 26 నుంచి జనసేన

## ఉద్యమి సభ్యత్వాలు..


అమరావతి: జనసేన పార్టీ బలోపేతం దిశగా ఆ పార్టీ మరో కీలక అడుగు వేస్తోంది. జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమం ఈ నెల 26న ప్రారంభం కానుంది. ఈ ప్రణాళికపై పార్టీ నేతలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించిన జనసేన అగ్రనేత, మంత్రి నాదెండ్ల మనోహర్... క్షేత్రస్థాయిలో భారీగా సభ్యత్వాలు చేయించాలని సూచించారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సభ్యత్వ నమోదుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. రెండు వారాల సమయాన్ని వినియోగించుకుని సమష్టిగా భారీగా సభ్యత్వాలను చేయించేలా లక్ష్యాలు పెట్టుకోవాలని అన్నారు. పార్లమెంటు నియోజకవర్గాల వారీగా సమన్వయకర్తలను నియమించనున్నట్టు తెలిపారు. క్షేత్రస్థాయిలో ప్రజల అభిప్రాయాలు సేకరించి స్పష్టమైన నివేదికలు తయారు చేయాలని ఆదేశించారు. స్థానిక సమస్యల పరిష్కారంలో చొరవ చూపితే పార్టీకి, ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని చెప్పారు. జెన్ జీని పార్టీకి దగ్గర చేయాలని... కొత్త సభ్యుల చేరికపై దృష్టి పెట్టాలని సూచించారు. గతంలో 12.6 లక్షల సభ్యత్వాలు నమోదయ్యాయని... ఈసారి రెట్టింపు సభ్యత్వాలు లక్ష్యంగా పెట్టుకోవాలని తెలిపారు.

### కాంగ్రెస్ కార్యకర్తల నిరసన

## దిగ్భ్రాంతి కలిగించింది

అమరావతి: ఢిల్లీలో నిన్న "ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026"లో యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు సృష్టించిన గందరగోళంపై ఏపీ మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆగ్రహం, విచారం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ వేదికపై వారి ప్రవర్తన దిగ్భ్రాంతికి గురిచేసిందని తెలిపారు. ఏఐ రంగంలో ఎదుగుతున్న భారత్ శక్తిని ప్రపంచానికి చాటేందుకు ఉద్దేశించిన సదస్సులో ఇలాంటి ఘటనలు జరగడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఈ మేరకు లోకేశ్ ఒక ప్రకటన విడుదల చేశారు. "ఏఐ సూపర్ పవర్‌గా భారత్ ఎదుగుతున్న తీరును ప్రదర్శించేందుకు ఈ సదస్సు ఒక గొప్ప అవకాశం. అలాంటి ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ కార్యక్రమాన్ని రాజకీయ వేదికగా మార్చడం ద్వారా ప్రపంచం ముందు మనందరి ప్రతిష్ఠను తగ్గించారు. ఇది దిగ్భ్రాంతికరం, విచారకరం" అని లోకేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. భారతదేశం ఇంతకంటే మెరుగైన గౌరవానికి అర్హమైనదని ఆయన అభిప్రాయపడ్డారు. "మనం ఇలాంటి చిల్లర రాజకీయాలను పక్కనపెట్టి, ఆవిష్కరణలు, నైపుణ్యం ద్వారా దేశ నిర్మాణానికి ప్రాధాన్యత ఇద్దాం" అని లోకేశ్ పిలుపునిచ్చారు. దేశ ప్రతిష్ఠకు సంబంధించిన విషయాల్లో రాజకీయాలు చేయడం తగదని ఆయన హితవు పలికారు.

## కాంగ్రెస్ నేతలు బట్టలు విప్పి తిరగడం దారుణం



ఢిల్లీలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సదస్సులో కాంగ్రెస్ నేతలు బట్టలు విప్పి నిరసన తెలపడం తనను తీవ్రంగా ఆవేదనకు గురిచేసిందని అన్నారు. పల్నాడు జిల్లా వినుకొండలో జరిగిన 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రపంచంలోని 60కి పైగా దేశాలు తమ ఆవిష్కరణలతో పాల్గొన్న అంతర్జాతీయ సదస్సులో ఇలాంటి చర్యలకు పాల్పడటం సరికాదన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు చేసిన ఈ పనులు దేశ ప్రతిష్ఠకు నష్టం కలిగిస్తాయని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. టెక్నాలజీని స్వాగతించాల్సింది పోయి, ఇలాంటి నిరసనలు చేయడం దారుణమని పేర్కొన్నారు. తాను ఇటీవల ఢిల్లీ ఏఐ సదస్సుకు హాజరయ్యానని, వైద్యం, విద్య, వ్యవసాయం వంటి రంగాల్లో టెక్నాలజీ వినూత్న మార్పులు తీసుకురాబోతోందని వివరించారు. టెక్నాలజీని ప్రజల మేలు కోసం వినియోగించడం తనకు అలవాటని స్పష్టం చేశారు. రాష్ట్రంలో టెక్నాలజీ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, విశాఖలో గూగుల్ డేటా సెంటర్, అమరావతిలో క్వాంటం కంప్యూటర్ త్వరలో అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. వ్యవసాయంలోనూ టెక్నాలజీని తీసుకొచ్చి సాగును సులభతరం చేస్తామని హామీ ఇచ్చారు.

# సూపర్ సిక్స్ కార్యక్రమాన్ని సూపర్ హిట్ చేసి చూపించాం

మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఘన వ్యర్థాల సేకరణ కోసం ఏర్పాటు చేసిన 'స్వచ్ఛ రథాన్ని', ఈ-ఆటోలను జెండా ఊపి ప్రారంభించారు.

దేశంలోనే ఏపీ అగ్రగామి

ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని చంద్రబాబు అన్నారు. "దేశంలో ఏ రాష్ట్రమూ ఏపీకి దరిదాపుల్లో లేనంత సంక్షేమాన్ని అందిస్తున్నాం. మొదటి తారీఖునే పేదల సేవలో భాగంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో స్వయంగా పాల్గొంటున్నాను. 'తల్లికి వందనం' ద్వారా ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా ఆర్థిక సాయం అందిస్తున్నాం. 'అన్నదాత సుఖీభవ' కింద రైతులకు మూడు విడతల్లో రూ.20 వేల ఆర్థిక సాయం అందిస్తున్నాం" అని వివరించారు.

మహిళా సాధికారత, ప్రజల భాగస్వామ్యం

మహిళల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి తెలిపారు. "స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలందరికీ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నాం. వారు ఈ పథకాన్ని చక్కగా వినియోగించుకుంటున్నందుకు చాలా సంతోషంగా ఉంది. లక్ష మంది మహిళలను ఎంఎస్ఎంఈలుగా తీర్చిదిద్దుతున్నాం" అని పేర్కొన్నారు. పీ4 కార్యక్రమం కింద ఇప్పటివరకు 10 లక్షల కుటుంబాలను దత్తత తీసుకున్నామని, వారికి మార్గనిర్దేశం చేసేందుకు లక్ష మంది మార్గదర్శులు ముందుకు వచ్చారని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా 561 స్వయం సహాయక సంఘాలకు రూ.100.14 కోట్ల చెక్కును అందించారు.

టెక్నాలజీతో సుపరిపాలన

పౌర సేవల్లో టెక్నాలజీ వినియోగానికి పెద్దపీట వేస్తున్నామని చంద్రబాబు చెప్పారు. "దేశంలో ఏ రాష్ట్రం కూడా వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా సేవలు అందించడం లేదు. త్వరలో విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)లో శిక్షణ ఇచ్చేందుకు ఏఐ ట్యూటర్‌ను తీసుకువస్తున్నాం. ఇటీవల బిల్ గేట్స్ కూడా రాష్ట్రానికి వచ్చి రైతులు టెక్నాలజీని వినియోగిస్తున్న తీరును చూసి ఆనందం వ్యక్తం చేశారు" అని గుర్తుచేశారు. విశాఖలో గూగుల్ డేటా సెంటర్, అమరావతిలో క్వాంటం కంప్యూటర్ ఏర్పాటు కానున్నాయని వెల్లడించారు.

ఆరోగ్యానికి భరోసా, వ్యవసాయానికి చేయూత

ప్రజల ఆరోగ్యం కోసం యూనివర్సల్ హెల్త్ పాలసీ తీసుకువస్తున్నామని, పేద కుటుంబాలకు ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్టు ద్వారా రూ.25 లక్షల వరకు చికిత్స ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని హామీ ఇచ్చారు. వ్యవసాయంలోనూ టెక్నాలజీని ప్రవేశపెట్టి సాగును సులభతరం చేస్తామన్నారు. రైతులు పండించే పంటలకు మార్కెట్ ధర అందేలా, సాగునీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. వినుకొండను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దే ఆలోచన ఉందన్నారు.

### స్వచ్ఛాంధ్ర లక్ష్యంగా పటిష్ట చర్యలు

స్వచ్ఛమైన వాతావరణం కల్పించడమే 'స్వచ్ఛాంధ్ర' లక్ష్యమని సీఎం అన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారాయణ నేతృత్వంలో ఈ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ముమ్మరంగా సాగుతోందన్నారు. "గత పాలకులు వదిలేసిన 108 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను తొలగించే బృహత్తర కార్యక్రమం చేపట్టాం. మార్చి నాటికల్లా గ్రామీణ ప్రాంతాల్లో వందశాతం డోర్ టు డోర్ చెత్త సేకరణ పూర్తి చేస్తాం" అని ఆదేశించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించామని, దీనివల్ల పశువులు, ప్రజల ఆరోగ్యం దెబ్బతింటోందని వివరించారు.

చెత్త నుంచి సంపద.. మారాల్సిన తీరు

చెత్తను సంపదగా మార్చే ప్రక్రియను ప్రోత్సహిస్తున్నామని చంద్రబాబు తెలిపారు. "విశాఖ, గుంటూరులలో చెత్త నుంచి విద్యుత్ తయారు చేసే ప్లాంట్లు ఉన్నాయి. రాజమండ్రితో పాటు మరో 5 ప్లాంట్లు త్వరలో ఏర్పాటు చేస్తాం. రాష్ట్రంలో 4 లక్షలకు పైగా కుటుంబాలు హోం కంపోస్టింగ్ ద్వారా ఎరువు తయారు చేసుకుంటున్నాయి" అని ప్రశంసించారు. చెత్త నిర్వహణలో జపాన్ పౌరుల తరహాలో మన ఆలోచనా తీరు మారాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నారాయణ, గొట్టిపాటి రవికుమార్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్, కలెక్టర్ కృతికా శుక్లా తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో వార్ రూమ్ నిర్వహిస్తాం..

మొదటి పేజి తరువాయి

ఏఐ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. కృత్రిమ మేధ వినియోగం, నియంత్రణ, చట్టపరమైన మార్గదర్శకాలు, జాతీయ భద్రత వంటి అంశాలను సమగ్రంగా నిర్వహించేందుకు ప్రత్యేక వ్యవస్థ అవసరమని అన్నారు. మానవ చరిత్రలో అగ్ని, చక్రం, వ్యవసాయం, విద్యుత్, ఇంటర్నెట్ వంటి ఆవిష్కరణలు ప్రపంచాన్ని ఎలా మార్చాయో గుర్తుచేశారు. ఏఐ కూడా అలాంటి విప్లవాత్మక సాంకేతికతేనని, ఇది కేవలం ఇంకొక టెక్నాలజీ కాదని, మానవ పరిణామ క్రమంలో అత్యంత శక్తివంతమైన మలుపని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. మునుపటి యంత్రాల మాదిరిగా కాకుండా ఏఐ స్వయంగా నేర్చుకోగలదని, విశ్లేషించగలదని, నిర్ణయాలు తీసుకోగలదని అన్నారు. రోబోటిక్స్‌తో కలిసినప్పుడు యంత్రాలు మానవ మేధస్సుతో పాటు శారీరక సామర్థ్యాన్ని కూడా పొందుతున్నాయని చెప్పారు. దేశానికి తక్షణ జాతీయ ఏఐ రోడ్‌మ్యాప్ అవసరమని నొక్కిచెప్పారు. ఏఐ అభివృద్ధి ప్రతి దశలో భారత్ స్పష్టమైన వ్యూహంతో ముందుకు సాగాలని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఏఐ పరిణామాలను నిశితంగా పర్యవేక్షించేందుకు కేంద్రం, రాష్ట్రాల సమన్వయంతో జాతీయ 'ఏఐ వార్ రూమ్'ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. కేంద్రం అనుమతిస్తే హైదరాబాద్‌లో అలాంటి వార్ రూమ్ నిర్వహించేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందని తెలిపారు.

ప్రపంచ స్థాయి పరిశోధనలకు ఊతమిచ్చే ఏఐ యూనివర్సిటీని దేశంలో స్థాపించాలని సీఎం కోరారు. ఏఐ విస్తరణ నేపథ్యంలో ఉపాధిపై ఉద్భవిస్తున్న ఆందోళనలను ప్రస్తావిస్తూ, కొన్ని రంగాల్లో ఉద్యోగ నష్టాలు సంభవించవచ్చని, అయితే సరైన రీ స్కిల్లింగ్, అప్ స్కిల్లింగ్ చర్యల ద్వారా ఏఐ సృష్టించే కొత్త అవకాశాలు మరింత విస్తృతంగా ఉంటాయని రేవంత్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. యువతను ఏఐ ఆధారిత భవిష్యత్తుకు సిద్ధం చేయాలని పిలుపునిచ్చారు. స్టార్టప్‌లకు మద్దతు కల్పించేందుకు జాతీయ ఏఐ నిధి ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. దేశవ్యాప్తంగా ఏఐ ఆవిష్కరణలకు కేంద్రంగా నిలిచే 'ఏఐ స్టార్టప్ విలేజ్'ను తెలంగాణలో ఏర్పాటు చేయడానికి రాష్ట్రం సిద్ధంగా ఉందని సీఎం ప్రకటించారు. ఏఐ రంగంలో విధానాలు, చట్టాలు, నైతిక ప్రమాణాలకు మార్గనిర్దేశం చేసే అత్యున్నత సంస్థగా ఇండియా ఏఐ కౌన్సిల్ ఏర్పాటు చేయాలని ప్రధానమంత్రిని కోరారు. ఏఐ అభివృద్ధి, సామాజిక న్యాయం, పేదరిక నిర్మూలన, ప్రజా సేవల మెరుగుదల, జాతీయ భద్రతకు తోడ్పడేలా ఉండాలని సూచించారు. బాధ్యతాయుతమైన, సమ్మిళిత, భవిష్యత్ దృష్టితో కూడిన ఏఐ వ్యవస్థను నిర్మించేందుకు ప్రపంచ నిపుణులు, సంస్థలు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.

### కాంగ్రెస్‌లో ఏ లిస్టులూ ఉండవ్..

## కేవలం మెరిట్ లిస్టే

అనంతగిరి: కాంగ్రెస్‌లో తొలి నుంచి భిన్నాభిప్రాయాలు వెలువరించే స్వేచ్ఛ ఉందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భిన్నాభిప్రాయాలు చెప్పినంత మాత్రాన వారిని వేధించే సంస్కృతి పార్టీలో లేదన్నారు. మనలో మనం కొట్లాడుకుంటే పార్టీ కోసం కష్టపడే లక్షలాది కార్యకర్తలకు అన్యాయం చేసినవాళ్లమవుతామన్నారు. ఎన్నికలకు సమగ్ర సన్నద్ధత, ప్రజలతో అనుసంధానమే లక్ష్యంగా తెలంగాణ, ఏపీకి చెందిన డీసీసీ అధ్యక్షులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. వికారాబాద్ జిల్లా అనంతగిరిలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. " మోతీలాల్ నెహ్రూ దేశం కోసం రూ.వేల కోట్ల ఆస్తులను త్యాగం చేశారు. జవహర్‌లాల్ నెహ్రూ దేశం కోసం ఎన్నో ఏళ్లు జైలులో ఉన్నారు. ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ ఈ దేశం కోసం ప్రాణాలు అర్పించారు. ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు రాహుల్‌గాంధీ కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు పాదయాత్ర చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాదయాత్ర చేసి ప్రజల మధ్య రోజుల తరబడి ఉన్నారు. నేను పీసీసీ అధ్యక్షుడిని అయ్యే నాటికి పార్టీ పరిస్థితి క్లిష్టంగా ఉండేది. పార్టీలోనూ కొందరి నుంచి వ్యతిరేకత ఎదుర్కొన్నాను. నేతలందరినీ కలిసి నా ఆలోచన చెప్పి.. అందర్నీ ఒప్పించాను. అందరం కృషి చేయడంతో పార్టీ ఓటింగ్ పెరిగింది. డీసీసీ అధ్యక్షులుగా బాగా పని చేసిన వారికి ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చాం. ఎమ్మెల్యే టికెట్లు పొందలేని వారికి ఎమ్మెల్సీలు ఇచ్చాం. పార్టీ కోసం కృషి చేసిన మరో 60 మందికి కార్పొరేషన్ ఛైర్మన్ పదవులు ఇచ్చాం. పార్టీలో అందరి పనితీరు మీద నిరంతరం పర్యవేక్షణ ఉంటుంది. మెరిట్ ఉన్నవారికి పార్టీలో కచ్చితంగా న్యాయం జరుగుతుంది. పార్టీలో ఏ లిస్టులకు చోటు లేదు.. కేవలం మెరిట్ లిస్టు ప్రకారమే అవకాశాలు వస్తాయి. డీసీసీ పదవి ఎంతో విలువైనది.. వచ్చిన అవకాశం దుర్వినియోగం చేసుకోవద్దు. డీసీసీ నుంచి పీసీసీ కావొచ్చు. ఎమ్మెల్యే కావొచ్చు.. ఎంపీ కావొచ్చు.. సీఎం కావొచ్చు" అని రేవంత్ రెడ్డి అన్నారు.

## పరీక్షలు ఉన్నాయని ఆందోళన వద్దు

మొదటి పేజి తరువాయి

ఈ నేపథ్యంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విద్యార్థులకు సూచనలు చేశారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా, పూర్తి ఆత్మవిశ్వాసంతో, ప్రశాంతంగా పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆమె ఆకాంక్షించారు. పదో తరగతి, ఇంటర్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులందరికి ఆమె శుభాకాంక్షలు తెలిపారు. పరీక్షల్లో ఆందోళనకు గురికాకుండా ఎంత వస్తే అంత రాయాలని సూచించారు. ఫలితాల కోసం ఏమాత్రం ఆందోళన చెందవద్దని విజ్ఞప్తి చేశారు. పరీక్షలు బాగా రాయలేనేమోననే ఆందోళనతో ఓ విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్నట్లు వార్త చూశానని, కాబట్టి ఫలితాల గురించి భయపడవద్దని అన్నారు. పరీక్షలు అనేవి జీవితంలో చిన్న పందెమని గుర్తుంచుకోవాలని సూచించారు. ఒక పరీక్ష సరిగ్గా రాయకుంటే మన జీవితం అంతటితో ఆగిపోదని అన్నారు. పరీక్షల తర్వాత ఎంతో జీవితం ఉందని వ్యాఖ్యానించారు. పరీక్షల భయంతో ఏదైనా చేసుకుంటే తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ఎంత క్షోభిస్తారో గుర్తుంచుకోవాలని అన్నారు. పరీక్షల వంటి చిన్న చిన్న అంశాలను దాటుకుంటూ వెళితే జీవితంలో పెద్ద పెద్ద వాటిని సులభంగా ఎదుర్కోవచ్చని అన్నారు.

### ఏఐ సమ్మిట్‌లో యూత్ కాంగ్రెస్ వ్యవహార శైలిపై జగన్ విమర్శలు

అమరావతి: ఢిల్లీలో జరుగుతున్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సులో నిన్న మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు ఎగ్జిబిషన్ హాల్ నంబర్-5 వద్ద నిరసనకు దిగారు. పదుల సంఖ్యలో వచ్చిన కార్యకర్తలు హఠాత్తుగా టీ-షర్టులు విప్పేసి భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వారి టీ-షర్టులపై 'ఎప్‌స్టీన్స్ ఫైల్స్', 'మోదీ రాజీపడ్డారు' వంటి వాక్యాలు, ప్రధాని మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఫొటోలు ముద్రించి ఉన్నాయి. సదస్సుకు హాజరైన కొందరు ప్రతినిధులు నిరసనకారులను ప్రశ్నించగా ఇరువర్గాల మధ్య వాగ్వాదం జరిగింది. వెంటనే భద్రతా సిబ్బంది జోక్యం చేసుకుని నిరసనకారులను అక్కడి నుంచి తరలించారు. ఈ ఘటన సదస్సు ప్రాంగణంలో కలకలం రేపింది. ఈ ఘటనపై వైసీపీ అధినేత జగన్ తీవ్ర విమర్శలు గుప్పించారు. ఎక్స్ వేదికగా ఆయన స్పందిస్తూ... ఏఐ సమ్మిట్ లో మనమంతా సిగ్గుపడేలా యూత్ కాంగ్రెస్ వ్యవహరించిందని మండిపడ్డారు. మన రాజకీయాలు ఎటువైపు వెళుతున్నాయని ప్రశ్నించారు. మన దేశాన్ని ఎవరూ, ఎప్పుడూ కించపరచకూడదని చెప్పారు. మన మధ్య ఎలాంటి రాజకీయ విభేదాలు ఉన్నప్పటికీ... ప్రపంచం ముందు అందరం ఐక్యంగా ఉండాలని అన్నారు.

### ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026... న్యూఢిల్లీ డిక్లరేషన్‌కు 88 దేశాల ఆమోదం

మొదటి పేజి తరువాయి

మెగా 'ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026' విజయవంతంగా ముగిసింది. ఈ సదస్సులో 'న్యూఢిల్లీ డిక్లరేషన్ ఆన్ ఏఐ ఇంపాక్ట్'ను ఆమోదించారు. భారత్‌తో సహా 88 దేశాలు, అంతర్జాతీయ సంస్థలు దీనికి మద్దతు తెలపడం ప్రపంచ ఏకాభిప్రాయానికి నిదర్శనంగా నిలిచింది. ఆర్థిక వృద్ధి, సామాజిక శ్రేయస్సు కోసం ఏఐని ఎలా ఉపయోగించుకోవాలనే దానిపై ఈ డిక్లరేషన్ ఒక స్పష్టమైన మార్గాన్ని నిర్దేశిస్తోంది. 'సర్వజన హితాయ, సర్వజన సుఖాయ' (అందరి సంక్షేమం, అందరి ఆనందం) అనే భారతీయ తాత్విక సూత్రాన్ని స్ఫూర్తిగా తీసుకుని ఈ డిక్లరేషన్‌ను రూపొందించారు. ఏఐ ద్వారా లభించే ప్రయోజనాలు ప్రపంచంలోని ప్రతి ఒక్కరికీ సమానంగా అందాలనే ఆశయాన్ని ఇది పునరుద్ఘాటించింది. "వసుధైవ కుటుంబకం" (ప్రపంచమంతా ఒకే కుటుంబం) అనే భావనతో, అన్ని దేశాలు తమ పౌరుల ప్రయోజనాల కోసం ఏఐని అభివృద్ధి చేసి, వినియోగించుకునేలా వనరులను అందుబాటులోకి తీసుకురావాల్సిన ప్రాముఖ్యతను ఈ తీర్మానం నొక్కి చెప్పింది. అంతర్జాతీయ సహకారాన్ని బలోపేతం చేయడం, అన్ని భాగస్వామ్య పక్షాలను కలుపుకొనిపోవడం, దేశాల సార్వభౌమత్వాన్ని గౌరవించడం, విశ్వసనీయమైన ఫ్రేమ్‌వర్క్‌ల ద్వారా ఏఐ పురోగతిని ప్రోత్సహించడం వంటి అంశాలకు ఇందులో ప్రాధాన్యత ఇచ్చారు. ఈ డిక్లరేషన్ ఏడు కీలక స్తంభాల ఆధారంగా రూపొందింది.

### నేను పార్టీ అధ్యక్షుడిని అయ్యే నాటికి పార్టీ పరిస్థితి క్లిష్టంగా ఉంది: రేవంత్ రెడ్డి

హైదరాబాద్: తాను టీపీసీసీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టే నాటికి పార్టీ పరిస్థితి క్లిష్టంగా ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ పార్టీ నాయకుడు రేవంత్ రెడ్డి అన్నారు. పార్టీలో కూడా కొందరి నుంచి వ్యతిరేకత ఎదుర్కొన్నానని, నేతలందరినీ కలిసి తన ఆలోచన చెప్పి వారిని ఒప్పించానని గుర్తుచేసుకున్నారు. వికారాబాద్ జిల్లా అనంతగిరిలో నిర్వహించిన ఏపీ, తెలంగాణ డీసీసీ అధ్యక్షుల ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీలో తొలి నుంచి భిన్నాభిప్రాయాలు వెలువరించే స్వేచ్ఛ ఉందని అన్నారు. భిన్నాభిప్రాయాలు చెప్పినంత మాత్రాన వారిని వేధించే సంస్కృతి కాంగ్రెస్ పార్టీలో లేదని వెల్లడించారు. మనలో మనం కొట్టుకుంటే పార్టీలో కష్టపడి పనిచేసే లక్షలాది మంది కార్యకర్తలకు అన్యాయం చేసినట్లు అవుతుందని అన్నారు. అందరి కృషి వల్లే తెలంగాణలో పార్టీ తిరిగి పుంజుకున్నదని అన్నారు. డీసీసీ అధ్యక్షులుగా బాగా పనిచేసిన వారికి ఎమ్మెల్యే టిక్కెట్లు ఇచ్చామని, ఎమ్మెల్యే టిక్కెట్లు రాని వారికి ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చామని తెలిపారు. పార్టీ కోసం పనిచేసిన మరో అరవై మందికి కార్పొరేషన్ ఛైర్మన్ పదవులు ఇచ్చామని ముఖ్యమంత్రి వెల్లడించారు.

### ఏఐ సమ్మిట్ వద్ద యూత్ కాంగ్రెస్ నిరసనలపై కేటీఆర్ స్పందన

హైదరాబాద్: ఢిల్లీలో జరుగుతున్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ - 2026 వేదిక వద్ద యూత్ కాంగ్రెస్ నాయకులు చేసిన నిరసనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. ఇలాంటి అంతర్జాతీయ సదస్సులను రాజకీయ ప్రదర్శనలకు ఉపయోగించడం దేశ ప్రతిష్ఠను దెబ్బతీసే చర్య అని అభివర్ణించారు. అంతర్జాతీయ సదస్సులు దేశ ప్రతిభను, సామర్థ్యాన్ని ప్రపంచానికి చూపించే వేదికలని అన్నారు. ఇలాంటి వేదికల్లో హుందాగా వ్యవహరించాలని చెప్పారు. రాజకీయ విభేదాలు సహజమే అయినా... అభిప్రాయ భేదాలను వ్యక్తపరచడానికి సరైన సమయం, సరైన వేదిక ఉండాలని కేటీఆర్ అన్నారు. గ్లోబల్ ఈవెంట్‌లలో ఇలాంటి నిరసనలు చేపట్టడం వల్ల భారత్‌పై అంతర్జాతీయంగా ప్రతికూల అభిప్రాయం ఏర్పడే ప్రమాదం ఉందని విమర్శించారు. ఈ సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగిస్తున్న సమయంలోనే యూత్ కాంగ్రెస్ నాయకులు నిరసన చేయడం చాలా విచిత్రంగా ఉందని వ్యాఖ్యానించారు.

### 'ఏఐ'ని అదుపుచేసి ముందుకు వెళ్లాలి.. మానవ సంబంధాలు మంటగలిసిపోతాయేమో:

ఢిల్లీ: కృత్రిమ మేధ(ఏఐ)ని అదుపుచేసి ముందుకెళ్లాల్సిన అవసరం ఉందని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. ఏఐ వస్తే మానవ సంబంధాలు మంటగలిసిపోతాయేమోననే భయం తనకు ఉందని అన్నారు. విద్వేషాలు రెచ్చగొట్టేలా ఉండకుండా ఏఐని కట్టడి చేయాల్సి ఉందని అన్నారు. విజయవాడలోని పర్వతనేని బ్రహ్మయ్య సిద్ధార్థ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జరిగిన పూర్వ విద్యార్థుల సంఘం స్వర్ణోత్సవ సంబరాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, దేశాన్ని, మాతృభాషను, చదువుకున్న విద్యా సంస్థను, గురువులను మరిచిపోకూడదని అన్నారు. మన కట్టు, బొట్టుకు ప్రాధాన్యత ఇవ్వాలని, తెలుగు భాష గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలని అన్నారు. యువత పరిశోధనలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. సామాజిక అంశాలపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. మన పూర్వీకులు మనకు అందించిన సంప్రదాయాలని భావితరాలకు అందించాలని వ్యాఖ్యానించారు. భారత్ విశ్వగురువు అయినప్పటికీ ఏ దేశం మీదా దండయాత్ర చేయలేదని గుర్తు చేశారు. భారత్ సత్తాను ప్రపంచ వేదికల మీద మన వారు చాటుతున్నారని ప్రశంసించారు. కులం కంటే గుణం మిన్న అనే విషయాన్ని అందరూ గుర్తించాలని అన్నారు. డిగ్రీల కంటే పరిజ్ఞానం ముఖ్యమని వెంకయ్య నాయుడు పేర్కొన్నారు.


### ఏఐసీసీ అంటే 'యాక్టింగ్ ఈజ్ కాంగ్రెస్ కల్చర్': బండి సంజయ్

కేంద్ర సహాయ మంత్రి, బీజేపీ సీనియర్ నేత బండి సంజయ్ కాంగ్రెస్ పార్టీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఏఐసీసీ అంటే 'ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ' కాదని, 'యాక్టింగ్ ఈజ్ కాంగ్రెస్ కల్చర్' అని ఆయన కొత్త నిర్వచనం ఇచ్చారు. ఢిల్లీ నుంచి తెలంగాణ వరకు కాంగ్రెస్ నేతలకు ప్రజలకు సేవ చేయడంపై కాకుండా, నటించడంపైనే శిక్షణ ఇస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. ఇచ్చిన 420 హామీలను అమలు చేసినట్లు, తీవ్రమైన భావోద్వేగంతో ఉన్నట్లు కాంగ్రెస్ నాయకులు నటిస్తున్నారని ఆరోపించారు.కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న డీసీసీ శిక్షణా తరగతులు పాలనపై సమీక్షల్లా కాకుండా, నటన నేర్పే వర్క్‌షాప్‌ల వలే ఉన్నాయని బండి సంజయ్ విమర్శించారు. నిజంగా ప్రజలకు సేవ చేసి ఉంటే ఈ రిహార్సల్స్ అవసరం ఉండేది కాదని, మార్పును ప్రజలే నేరుగా గమనించేవారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ స్క్రిప్ట్ ఎప్పుడూ ఒకేలా ఉంటుందని, అందులో గాంధీ కుటుంబమే హీరో అని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు ఒకే కుటుంబం యాజమాన్యంలో నడిచే షెల్ కంపెనీగా మారిపోయిందని ఆయన ఆరోపించారు.

### నా కుమారుడి వ్యాఖ్యలను వక్రీకరించారు: జేసీ ప్రభాకర్ రెడ్డి

తన కుమారుడు అస్మిత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను కొంతమంది జర్నలిస్టులు వక్రీకరిస్తున్నారని తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీ ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవని అస్మిత్ రెడ్డి అన్న మాటలను కొందరు జర్నలిస్టులు వక్రీకరించారని మండిపడ్డారు. జగన్ హయాంలో తెచ్చిన అప్పులకు తమ ప్రభుత్వం వడ్డీ కడుతోందని చెప్పారు. తాడిపత్రిలో జరుగుతున్న అభివృద్ధి గురించి జగన్‌కు తెలియదని... ఆయనకు చెప్పాల్సిన అవసరం కూడా లేదని అన్నారు. అనంతపురంలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు నేర్పించిన విజన్‌తో తాము బతుకుతున్నామని... ఆయన రాత్రి పగలు లేకుండా రాష్ట్ర అభివృద్ధికి శ్రమిస్తున్నారని కితాబునిచ్చారు. మంత్రి నారా లోకేశ్ సహా కూటమి నేతలు అహర్నిశలు కష్టపడుతున్నారని తెలిపారు. వైసీపీ హయాంలో పోలవరంతో సహా అన్ని ప్రాజెక్టులను నిర్లక్ష్యంగా వదిలేశారని విమర్శించారు.ఏప్రిల్ నాటికి తాడిపత్రికి సోలార్ విద్యుత్ వస్తుందని చెప్పారు. కడప, కర్నూల్‌లో లేని విధంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తాడిపత్రిలో ఉందని తెలిపారు. చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి చేసినట్లే తాము తాడిపత్రి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు.

# పలు శుభకార్యాలలో పాల్గొన్న యువ నాయకులు బండారు సంజీవ్



**ఆలమూరు, ఫిబ్రవరి 22 (అఖండ భూమి న్యూస్):** ఆలమూరు మండలం జొన్నాడ గ్రామంలో పలు శుభకార్యాలలో పాల్గొన్న యువ నాయకులు బండారు సంజీవ్.ఆయన వెంట ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


# శ్రీ గంగాదేవి నూకాలమ్మ వారి దేవస్థానం భూములు

బహిరంగ వేలం పాట



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం ఫిబ్రవరి 22 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలం మరియు గ్రామంలో వేచి ఉన్న శ్రీ శ్రీ శ్రీ గంగాదేవి నూకాలమ్మ అమ్మవారి దేవస్థానం దేవాలయ ధర్మాదాయ శాఖ యొక్క హక్కు భక్తములో నాతవరం గ్రామ రెవిన్యూ లో సర్వే నెంబరు 128 లో విస్తీర్ణం 4.95 సెంట్లు సర్వేనెంబర్ 126 లో విస్తీర్ణం 2.7 సెంట్లు సర్వేనెంబర్ 126 లో విస్తీర్ణం 2. 00 సెంట్లు సర్వేనెంబర్ 126 లో 2.00 సెంట్లు సర్వేనెంబర్ 126 లో విస్తీర్ణం 2.00 మొత్తం వెరసి 13. 02 విస్తీర్ణం గల భూములు కౌలునకు సాగు చేసుకునే హక్కు నాకు 2026 సంవత్సరం నుండి 27 సంవత్సరం 28వ సంవత్సరం 29వ సంవత్సరం కి గాను మూడు సంవత్సరములు అనుభవించు అక్కునకు తేదీ 26. రెండు. 2026 గురువారం ఉదయం 11 గంటలకు గ్రామ పెద్దల సమక్షంలో బహిరంగ వేలం జరుగును అందువలన పాటలో పాల్గొనదలచిన వారు పాటదారులు పాటకు ముందు ధరావత్తు సొమ్ము 5000 చెల్లించి పాటలో పాల్గొనాలని నిర్ణయం హెచ్చుపాటదారుడు పాట కొట్టి వేసిన వెంటనే పాట సొమ్ము మొత్తం చెల్లించి రసీదు పొందు నిర్ణయం ప్రతి పటదారుడు తనకు గల స్థితిగతులను తెలియజేయు సాల్విన్సీ సర్టిఫికెట్ పాటలో పాల్గొని వారు ఒక లక్ష తక్కువ కాకుండా ఆయా గ్రామ రెవెన్యూ అధికారి వద్ద నుండి పొంది పాటకు ముందు సమర్పించవలెను కార్యనిర్వహణాధికారి శ్రీశ్రీశ్రీ గంగాదేవి నూకాలమ్మ వారి దేవస్థానం నాతవరం అనువారు తెలియజేయడమైనది

# జాతీయ రహదారిపై కారు దగ్ధం



**ఆలమూరు, ఫిబ్రవరి 22(అఖండ భూమి న్యూస్):** 216 ఏ జాతీయ రహదారిపై ఆలమూరు మండలంలోని మడికి వద్ద శనివారం రాత్రి పెను ప్రమాదమే తప్పింది. సాంకేతిక లోపంతో కారులో మంటలు చెలరేగి పూర్తిగా దగ్ధమైంది. ఈ ప్రమాదంలో ఎవరికి ఎటువంటి అపాయము చోటు చేసుకోలేదు.ఏపీ 39 ఆర్.జి 6659 నెంబరు గల షిఫ్ట్ డిజైర్ కారులో డ్రైవర్ కుసుమే చిరంజీవి కొత్తపేట నుంచి రాజమహేంద్రవరం రైల్వే స్టేషన్ కు తన కారు యజమానిని తీసుకువచ్చేందుకు వెళ్తున్న తరుణంలో మడికి వద్ద జాతీయ రహదారిపై ఈ ప్రమాదం చోటుచేసుకుంది. డ్రైవర్ తన ప్రయాణంలో నిమగ్నమై ఉండగా వెనుక భాగంలో దట్టమైన పొగలు రావడంతో డ్రైవర్ కు స్థానికులు సమాచారాన్ని అందజేశారు. డ్రైవర్ చిరంజీవి చాకచక్యంగా తన వాహనాన్ని రోడ్డు పై నిలిపివేసి బయటకు వచ్చి చూసేసరికి మంటలు చెలరేగాయి.దీంతో కారు పూర్తిగా దగ్ధమైంది. సమాచారం అందుకున్న స్థానిక ఎస్సై నరేష్,అగ్నిమాపకశాఖ సిబ్బంది అక్కడికి చేరుకొని పోలీసులు, స్థానికుల సాయంతో మంటలను అదుపులోకి తెచ్చారు. రహదారిపై భారీగా ట్రాఫిక్ నిలిచిపోవడంతో పోలీస్ లు,హైవే సిబ్బంది కలిసి ట్రాఫిక్ ను నియంత్రించారు. ఎస్సై వెంట కానిస్టేబుల్స్ చిట్టిబాబు, రాజు, హోం గార్డ్ మూర్తి, హైవే సిబ్బంది ఉన్నారు.

# 117 మందికి రూ:75 లక్షల విలువ చేసే CMRF చెక్కులను పంపిణీ చేసిన ఎరిక్షన్ బాబు



**యర్రగొండపాలెం, ఫిబ్రవరి 22 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 117 మంది కి రూ:75 లక్షల విలువ చేసే చెక్కులను యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆదివారం నాడు పంపిణీ చేశారు.వివిధ రకాలైన ఆరోగ్య సమస్యలతో ప్రవేటు వైద్యశాలలో చికిత్స లు పొందినవారు ఎరిక్షన్ బాబును సంప్రదించి చికిత్స కు సంబంధించిన వివరాలు అందించి సహాయం కోరడంతో ఆయన వీరందరికీ సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందేలా చేస్తానని హామీ ఇచ్చి మాట నిలబెట్టుకున్నారు.ఈ నేపథ్యంలో వచ్చిన చెక్కులను టిడిపి కార్యాలయంలో ఈ రోజు 117 మందికి అందించారు.దీంతో లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు,టిడిపి ఇంచార్జ్ ఎరిక్షన్ బాబుకు ధన్యవాదములు తెలిపారు.

# పెద్ద మసీదు ప్రాంగణంలో 10 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్డు శంకుస్థాపన చేసిన ఎరిక్షన్ బాబు





**యర్రగొండపాలెం ఫిబ్రవరి 22 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం పట్టణంలోని పెద్ద మసీదు ప్రాంగణంలో 10 లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించనున్న సిమెంట్ రోడ్డుకు శంకుస్థాపన చేసిన యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ,జామియా మజీద్ ప్రెసిడెంట్ మొగల్ కరిముల్లా బేగ్ ,మండల టీడీపీ అధ్యక్షులు చిట్యాల వెంగళరెడ్డి ,మాజీ ఎంపీపీ,మాజీ జెడ్పిటిసి, సర్పంచ్ మంత్రు నాయక్ ,మాజీ సర్పంచ్ సత్యనారాయణ గౌడ్ ,వేగినాటి ఆత్మానంద శ్రీనివాస్ ,తోట మహేష్ నాయుడు ,టీడీపీ ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ ఇస్మాయిల్ ,ముస్లిం మతపెద్దలు మౌలానా హిదాయతుల్లా , మౌలానా మమ్మద్ హుస్సేన్ , మౌలానా జుబేర్ మౌలానా హనీఫ్ , మక్కా మసీద్ ప్రెసిడెంట్ షేక్ సత్తార్ ,టీడీపీ మండల మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ అల్లా మాలిక్ ,బొందిలి కిషోర్ సింగ్,,జనసేన నాయకులు ఇలియాజ్ , పలువురు ముస్లిం మతపెద్దలు,టీడీపీ నాయకులు.

# కిర్లంపూడిలో శ్రీ సత్తెమ్మ తల్లి ఆలయ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న ముద్రగడ గిరిబాబు

శ్రీ సత్తెమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపైనా ఉండాలి

సేనాపతి కన్నబాబు,విజయ దంపతులకు గిరిబాబు అభినందన





**కిర్లంపూడి, ఫిబ్రవరి 22 (అఖండ భూమి న్యూస్):** శ్రీ సత్తెమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపైనా ఉండాలని ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు.కాకినాడ జిల్లా మండల కేంద్రమైన కిర్లంపూడి నుండి రాజుపాలెం వెళ్లే దారిలో అనిల్ పార్కింగ్ టైల్స్ వద్ద అనిల్ పార్కింగ్ టైల్స్ అధినేత సేనాపతి కన్నబాబు విజయ దంపతుల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో సత్తెమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముద్రగడ గిరిబాబు ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకుని అన్న ప్రసాదములు స్వీకరించారు.ఈ సందర్భంగా ముద్రగడ గిరిబాబు మాట్లాడుతూ శ్రీ సత్తెమ్మ తల్లి అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపైనా ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో ముద్రగడ చినబాబు,గణేశుల రాంబాబు,గణేశుల లక్ష్మణరావు,పెంటకోట నాగబాబు,ఐ.జి ఇబ్రహీం,ముద్రగడ సుదీప్ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# టిడ్కో గృహస్తులకు సకల సౌకర్యాలు కల్పిస్తున్నాం: ప్రత్తిపాటి

రూ.3.60 కోట్లతో 30 గదుల షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టాం.

స్థానికంగా నివాసముంటూ, ఉపాధి లేని వారికే ఈ షాపులు కేటాయిస్తాం.

దుకాణ సముదాయ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మాజీమంత్రి.







**చిలకలూరిపేట ఫిబ్రవరి 22 (అఖండ భూమి న్యూస్):** 5,520 టిడ్కో గృహాల్లో నివసించే పేద, మధ్యతరగతి వర్గాలకు ఉపయోగపడేలా, స్థానికంగా నివసించే కొన్ని కుటుంబాలకు ఉపాధి కల్పించేలా 52 ఎకరాల్లో నిర్మితమైన టిడ్కో ప్రాంగణంలోనే అధునాతన దుకాణ సముదాయ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ఆదివారం ఆయన చిలకలూరిపేట పట్టణ సమీపంలోని టిడ్కో ఇళ్ల వద్ద రూ.3.60 కోట్లతో నిర్మించ తలపెట్టిన దుకాణ సముదాయ నిర్మాణానికి (షాపింగ్ కాంప్లెక్స్) శంకుస్థాపన చేశారు. అనంతరం టిడ్కో గృహాలను పరిశీలించి, నివాసముంటున్న వారితో మాట్లాడిన ప్రత్తిపాటి వారు తెలియచేసిన సమస్యలు త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు.

**రూ.3.60 కోట్లతో 30 దుకాణాలతో నూతన షాపింగ్ కాంప్లెక్స్**

5,520 కుటుంబాలకు ఉపయోగపడేలా రూ.3.60 కోట్లతో 30 షాపులు వచ్చేలా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేశామని, ఈ షాపులను స్థానికంగ నివసించే వారికే అందించే ఆలోచన చేస్తున్నట్టు ప్రత్తిపాటి చెప్పారు. టిడ్కో గృహాల్లో ఉండేవారికి అన్ని సౌకర్యాలు కల్పించాలన్న ప్రభుత్వ సూచనలకు అనుగుణంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. కొత్తగా నిర్మించే షాపింగ్ కాంప్లెక్స్ ను 6 నెలల్లో పూర్తిచేయాలని అధికారులను ఆదేశించినట్టు ప్రత్తిపాటి చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, కౌన్సిలర్ జంగా సుజాత, బేరింగ్ మౌలాలి, పాములపాటి శివమ్మ, టీడీపీ నాయకులు బత్తినేని శ్రీనివాసరావు, గట్టినేని రమేష్, మున్సిపల్ డి.ఈ అబ్దుల్ రహీమ్ టీడీపీ నాయకులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇష్టపడి రాసి ఇంటర్ విద్యార్థులు ఫలితాలు సాధించాలి

ఇంటర్మీడియట్ విద్యార్థులకు ధైర్యం ఇచ్చిన వాగ్దేవి బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కే. అంకమ్మరావు. ఏ.ఓ.పి బాలు నాయక్



**పుల్లల చెరువు ఫిబ్రవరి 22 (అఖండ భూమి న్యూస్):** ఇంటర్మీడియట్ పరీక్షలను ధైర్యంగా, ఆత్మ విశ్వాసంతో రాసి ప్రతి విద్యార్థి విజేతగా నిలవాలని యర్రగొండపా లెం వాగ్దేవి బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కె .అంకమ్మరావు ఏవో. పి బాలు నాయక్ ఆకాంక్షించారు. ఈనెల 23 నుంచి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థిను లకు ఆదివారం విద్యార్థులతో వారు మాట్లాడుతూ స్ఫూర్తిదాయక సం దేశం అందించారు. ఇంటర్ పరీ క్షలు మార్చి 24 వరకు జరుగుతాయ న్నారు. ఇప్పటివరకు అభ్యసించిన పాఠ్యాంశాలను క్రమబద్ధంగా చదవాలని, ఎటువంటి భయాందోళనలకు లోను కాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. ఇంటర్ పరీక్షలు భవి ష్యత్తులో విద్య, ఉపాధి అవకాశాలకు పునాది అని పేర్కొన్నారు. విద్యార్థులతో ఏవో. పి బాలు నాయక్ మాట్లాడుతూ, పబ్లిక్ ఇంటర్మీడియట్ పరీక్షలు విద్యార్థుల విద్యా జీవితంలోనే కాకుండా వారి భవిష్యత్తును నిర్ణయించే కీలక దశ అని ఆయన పేర్కొన్నారు. ఈ సమయంలో విద్యార్థులు భయాన్ని దూరం చేసుకొని సరైన ప్రణాళికతో క్రమశిక్షణగా చదివితే మంచి ఫలితాలు సాధించడం సాధ్యమని పరీక్షలకు ముందస్తు ప్రణాళిక అత్యంత అవసరమని అన్నారు. రోజువారీ టైమ్ టేబుల్ రూపొందించుకొని దాన్ని కచ్చితంగా పాటించాలని, ప్రతి సబ్జెక్టు సమాన ప్రాధాన్యత ఇస్తూ కష్టమైన అంశాలను ముందుగా చేయడం ద్వారా పరీక్షా విధానంపై స్పష్టత పెరుగుతుందని చెప్పారు. విద్యార్థులు చదువుతో పాటు పూర్తిచేయాలని సూచించారు. సరైన నిద్ర, పోషకాహారం తీసుకోవడం, మొబైల్ ఫోన్ కూడా నిర్లక్ష్యం వినియోగాన్ని పరిమితం చేయడం ద్వారా ఏకాగ్రత పెరుగుతుందని తెలిపారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వాన్ని అనుసరిస్తూ ముందుకు తప్పకుండా ఆత్మవిశ్వాసంతో సాగితే విజయం సాధ్యమవుతుందని విద్యార్థులకు భరోసా ఇచ్చారు. మీరందరూ పరీక్షలు బాగా రాసి మీ వాగ్దేవి బాలికల జూనియర్ కళాశాల కి మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు.

# క్రియాశీలక సభ్యత్వ నమోదు 2026 సన్నాహక సమావేశం

తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో పరిణయ ఫంక్షన్ హాల్ లో మీటింగ్ విజయవంతం






**కాకినాడ జిల్లా జగ్గంపేట ఫిబ్రవరి 22 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో జగ్గంపేట పరిణయ ఫంక్షన్ హాల్ లో క్రియాశీలక సభ్యత్వ నమోదు సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాలుగు మండలాల జనసైనికులు జనసేన నాయకులు హాజరయ్యారు. అలాగే పవన్ కళ్యాణ్ గారు నూతనంగా ఉద్యమి సాధక్ ప్రదాత పేర్లతో పార్టీకి మూడంచల వ్యవస్థ పరిచయం చేయడంతో వాటి యొక్క విశిష్టతను ఈ కార్యక్రమంలో నాయకులతో రమేష్ చర్చించారు. ఆలాగే క్రియాశీలక సభ్యత్వాలు చేయడానికి ఉత్సాహం గా తమ పేర్లను ను నమోదు చేసుకున్నారు.ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు మరియు జనసేన పార్టీ అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారు పార్టీ కార్యకర్తల క్షేమం కోసం క్రియాశీలక సభ్యత్వం తీసుకొచ్చి వారికి వారి కుటుంబానికి భద్రతను తీసుకొచ్చారని, కార్యకర్తల కోసం ఆలోచించే ఏకైక పార్టీ జనసేన పార్టీ అని, జగ్గంపేట నియోజకవర్గంలో గత క్రియాశీలక సభ్యత్వాలు 13000 పైచిలుకు సభ్యత్వాలు చేసి జగ్గంపేటలో జనసేన బలం నిరూపించామని,జనసైనికులు నాయకులు బాగా కష్టపడి జనసేన పార్టీ కార్యకర్తలు కి క్రియాశీలక సభ్యత్వం విశిష్టతను తెలియజేసి ఈ 2026వ సంవత్సరంలో 20000 పైచిలుకు సభత్వాలు నమోదు చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ కార్యకర్తలకు ఎటువంటి ప్రభుత్వ పనులు చేయడం లేదు అని రమేష్ గారి తో అనడం తో కూటమి లో కొన్ని ఇబ్బందులు ఉన్నాయని జనసైనికుల ఇబ్బందుల ను ఎమ్మెల్యే నెహ్రూ గారి దృష్టి కి, కాకినాడ ఎంపీ ఉదయ్ గారి దృష్టిలో ఉంచి జనసైనికులు కు న్యాయం చేస్తామని తుమ్మలపల్లి రమేష్ అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి , సర్పంచ్ లు,ఎంపీటీసీ లు జగ్గంపేట నియోజకవర్గం ఐటీ కోఆర్డినేటర్,మండలం అధ్యక్షులులు, గ్రామ అధ్యక్షులు, క్రియాశీలక సభ్యత్వ వాలంటీర్లు జన సైనికులు నాయకులు భారీ స్థాయిలో హాజరయ్యారు.

# గుర్రంపాలెంలో స్వచ్ఛ రథం టాక్టర్ ప్రారంభించిన కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్





**కాకినాడ జిల్లా జగ్గంపేట ఫిబ్రవరి 22 (అఖండ భూమి న్యూస్):** స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం కింద చేపడుతున్న వివిధ పనుల ద్వారా వృత్తాకార ఆర్థిక వ్యవస్థను పునర్నిర్వచిస్తున్నామని, గ్రామాలు శుభ్రంగా ఉన్నప్పుడే ప్రజల ఆరోగ్యంగా ఉండాలని దీనికోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛభారత్, స్వచ్ఛంధ్ర తీసుకువచ్చాయని కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ అన్నారు. జగంపేట మండలం గుర్రంపాలెం గ్రామపంచాయతీ కి స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో భాగంగా పంచాయతీకి స్వచ్ఛ రథం నూతన టాక్టర్ ను జెండా ఊపి ఆయన ప్రారంభించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఇంటింటా చెత్త సేకరణ కోసం ఉద్దేశించిన పుష్ కార్టులు, ఈ-ఆటోలను కూడా రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రారంభిస్తున్నారని. మార్చి నాటికల్లా గ్రామీణ ప్రాంతాల్లో 100 శాతం మేర ఇంటింటా చెత్త సేకరణ జరిగే విధంగా ప్రణాళిక రూపొందిస్తున్నారని ఇళ్లలో పనికిరాని వస్తువులను స్వచ్ఛ రథాల ద్వారా సేకరించి డంపింగ్ యార్డ్లకు తరలించడం జరుగుతుందని దీనివల్ల ప్రజలు రోడ్లపై చెత్త పడేయకుండా ఉంటారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా స్వచ్ఛ రథాల విధానాన్ని దశలవారీగా అమలులోకి తీసుకొస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో చైతన్యం నింపుతున్నామని, తద్వారా ఇంటి వద్దనే 100 శాతం చెత్తను సేకరించవచ్చన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి సూపర్ సిక్స్ పథకాలను నిర్ణీత సమయం కంటే ముందే అమలు చేసి సూపర్‌హిట్ చేశామని నవీన్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, జీనుమణి బాబు, బుర్రి సత్తిబాబు, దేవరపల్లి మూర్తి, రేఖ బుల్లి రాజు, దాట్ల సూర్యనారాయణ రాజు, పీల మహేష్, పడాల రాంబాబు, పడాల ఈశ్వరరావు, పడాల బాలాజీ, పడాల విష్ణుమూర్తి, కురం దాసు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# నాతవరంలో శరవేగంగా సిమెంట్ రోడ్డు పనులు నిర్వహించిన

నాతవరం కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ అప్పిరెడ్డి మాణిక్యం



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం ఫిబ్రవరి 22 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం గ్రామంలో ఏడవ వార్డు లో మెయిన్ రోడ్డు నుండి పాత సినిమా హాలు వద్ద వరకు మరియు పదకొండవ వార్డు మెయిన్ రోడ్డు నుండి ఎస్సీ కాలనీకి వెళ్లే మార్గం వరకు శరవేగంగా సిమెంట్ రోడ్లను వేసిన నాతవరం కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఆ పి రెడ్డి మాణిక్యం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు చొరవతో రెండవ విడతలో నాతవరం గ్రామంలో పలు సిమెంట్ రోడ్లకు నిధులు మంజూరు చేసినందున వాటిని త్వరితగతిన పూర్తి చేస్తున్నామని నాణ్యమైన సిమెంట్ రోడ్లను గ్రామంలో వేయడమే మా లక్ష్యం అని ఇంకా మిగిలిన వీధుల్లో సిమెంట్ రోడ్లను అయ్యన్న దృష్టికి తీసుకొని వెళ్లి వాటిని సకాలంలో పూర్తి చేస్తామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# లాభసాటిగా మిర్చి పంటలు ఈ సంవత్సరం అధికదిగుబడులు



**మాచవరం ఫిబ్రవరి 22 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలం అన్ని గ్రామాల్లో ఈ సంవత్సరం మిర్చి పంట రైతులకు ఆశాజనకంగా మారింది ఈ సంవత్సరం సకాలంలో వర్షాలు పడటంతో మిర్చి పంట దిగుబడి ఎక్కువగా వచ్చిందని అలాగే మార్కెట్లో మిర్చికి ప్రస్తుతం 15000 నుంచి 18 వేల వరకు నడుస్తుందని దీంతో లాభసాటిగా ఉందని రైతుల హర్షం వ్యక్తం చేస్తున్నారు గత సంవత్సరం దిగుబడులు వచ్చిన సమయానికి ధరలు లేకపోవడంతో కొద్దిపాటి నష్టాలతో రైతు మిర్చిని పండించారు అయితే ప్రస్తుతం ఎకరాకు లక్షన్నర నుండి రెండు లక్షల వరకు ఒక ఎకరాకు డబ్బులు మిగులుతున్నాయి అన్నారు అలాగే పలనాడు జిల్లాలో కూడా ఈ సంవత్సరం మిర్చి పంట రైతులకు ఆశాజనంగా ఉందని హర్షం వ్యక్తం చేస్తున్నారు

## యానం ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి మెయిన్ గేటు రోగుల పార్కింగ్ వద్ద వెలగని విద్యుత్తు దీపాలు



**యానం ఫిబ్రవరి 22 (అఖండ భూమి న్యూస్):** యానం ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో పనిచేసే అధికారుల నిర్లక్ష్యం-నిర్వహణ లోపంవల్ల యానం ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి మెయిన్ గేటువద్ద ఆదివారం రాత్రి సుమారు 7-20 నిమిషములకు విద్యుత్తు దీపాలు వెలగక పోవడంతో ఆసుపత్రివచ్చే రోగులు మరియు ఆస్పత్రికి వచ్చే వాహనదారులు చీకట్లో వాహనాన్ని (పార్కింగ్) చేయలేక తీవ్ర భయాందోళనకు గురయ్యారు...సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి విద్యుత్తు దీపాలు వెలిగేలా చేసి సమస్యను పరిష్కరించి రాత్రి సమయాలలో విద్యుత్ దీపాలను వెలిగించకుండా(స్విచ్ ఆన్)చేయకుండా విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగులు ఎవరైతే ఉన్నారో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు ప్రజలు/రోగులు కోరారు..

## కరాటే పోటీల్లో సత్తా చాటిన ఉమర్ అలీషా స్కూల్ విద్యార్థులు

అభినందించిన స్కూల్ చైర్మన్ ఇనకోటి గంగాధర్




**కిర్లంపూడి, ఫిబ్రవరి 22 (అఖండ భూమి న్యూస్):** రామచంద్రపురంలో నిర్వహించిన ఇంటర్ స్టేట్ కరాటే ఛాంపియన్‌షిప్--2026లో కిర్లంపూడి మండలం గెద్దనాపల్లిలో ఉన్న ఉమర్ అలీషా ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారని ఆ స్కూల్ చైర్మన్ ఇనకోటి గంగాధర్ తెలియజేశారు.కరాటే మాస్టర్ పి బుజ్జి ప్రోత్సాహంతో ఉమర్ అలీషా ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు సిహెచ్.దత్త సురేష్,వి.వీరనాగు,ఎ.నరేష్,టి.పూజిత,బి.సుమశ్రీ లు సత్తా చాటినట్లు వారు తెలిపారు.ఈ విజయం పాఠశాలకు గర్వకారణంగా నిలిచిందన్నారు.విద్యార్థుల కృషిని అభినందిస్తూ పాఠశాల నూతన యాజమాన్యం ఆకుల నవీన్,శీతల రవి,ఆకుల కృష్ణ వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఇలాంటి విజయాలు మరెన్నో సాధించి పాఠశాలకు,తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆశీర్వదించారు.విద్యార్థుల విజయం పట్ల తల్లితండ్రులు,ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలియచేశారు.

## జడ్పీ హైస్కూల్లో మొక్కలు నాటిన ఉపాధ్యాయులు వెంకటరెడ్డి



**మాచవరం ఫిబ్రవరి 22 (అఖండ భూమి న్యూస్):** మాచవరం జిల్లా పరిషత్ హై స్కూల్లో ఆదివారం 1991 92 10వ తరగతి పూర్వపు విద్యార్థి చెవుల రామకృష్ణ ఆధ్వర్యంలో తమ ఉపాధ్యాయులు భవనం వెంకటరెడ్డి దంపతులచే పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటించారు. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని అలాగే మనం నాటిన మొక్క ఎంతోమందికి ఫలాలతోపాటు పాటు నీడనిస్తాయని ఉపాధ్యాయులు భవనం వెంకటరెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామకోటయ్య ఐజక్ సుబ్రహ్మణ్య శాస్త్రి తెలుగు టీచర్ పూర్వపు విద్యార్థులు పాల్గొన్నారు

## వ్యవసాయ రంగంలో సమగ్ర పరిశోధన టి.రమాదేవికి పిహెచ్ డి పట్టా.



**యర్రగొండపాలెం, ఫిబ్రవరి 22 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం ప్రాంతంతో వృత్తి పరంగా,వ్యక్తిగతంగా విడదీయలేని అనుబంధం కలిగిన టి. రమాదేవి అర్థ శాస్త్రంలో (ఎకనామిక్స్)లో డాక్టరేట్ పట్టా సాధించారు. బుధవారం కాలేజీలో నిర్వహించిన బహిరంగ మౌఖిక పరీక్షలో ఆమె ఎగ్జామినర్ అడిగిన ప్రశ్నలకు సంతృప్తి కరమైన సమాధానాలు ఇచ్చి తన పరిశోధన యొక్క ప్రాముఖ్యతను వివరించినందుకు గాను పరిశీలకుల మండలి ఆమెను అర్ధశాస్త్రంలో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పిహెచ్.డి పట్టాకు అర్హురాలిగా ప్రకటించింది. యర్రగొండపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అర్థ శాస్త్ర కాంట్రాక్టు అధ్యాపకురాలిగా పని చేస్తూ ఆమె పట్టుదలతో చదివి ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకురాలిగా నియామకమయ్యారు.ప్రస్తుతం ఆమె కోనసీమ జిల్లలో రాజమండ్రి-అమలాపురం సమీపంలోని కొత్తపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు వైస్ ప్రిన్సిపాల్ గా మరియు అర్థ శాస్త్రం అధ్యాపకురాలిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. రమాదేవి ఎంతో కష్టపడి అంకిత భావంతో ఈ స్థాయికి చేరుకున్నారని, ఇదే విధంగా కష్టపడి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కాలేజ్ యాజమాన్యం శ్రేయోభిలాషులు శుభాకాంక్షలు తెలియజేసారు.

## మాచవరంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం

35 ఏళ్ల తర్వాత తమ స్నేహితుని కలుసుకోవడం ఆనందంగా ఉంది



**మాచవరం ఫిబ్రవరి 22 (అఖండ భూమి న్యూస్):** మాచవరం జిల్లా పరిషత్ హై స్కూల్లో 1991-92.. పదో తరగతి పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనా కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో 35 సంవత్సరాల క్రితం చదువుకున్న చిన్ననాటి స్నేహితులను ఒకరినొకరు కలుసుకొని సంతోషం వ్యక్తం చేశారు ఆరోజు తమ పాఠశాలలో చదువుకున్న తరగతి గదులను చూసి మురిసిపోయారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను శాలువాలతో పూలదండలతో మెమొంటోలు అందజేసి ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పూర్వపు విద్యార్థులు పాల్గొన్నారు ప్రస్తుతం కొందరు ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తుండగా మరికొందరు ప్రైవేటు ఉద్యోగాలతో పాటు పలు వ్యాపారాలు చేసుకుంటున్నామని ఈ సందర్భంగా గెట్ టుగెదర్ కార్యక్రమంలో తెలియజేశారు

## ఎన్ని సంవత్సరాలు అయినా గురువులను విద్యార్థులు మర్చిపోరు. వెంకటరెడ్డి



**మాచవరం ఫిబ్రవరి 22 (అఖండ భూమి న్యూస్):** ఎన్ని సంవత్సరాలు గడిచిన విద్యార్థులు తమ గురువులను మర్చిపోరని సీనియర్ ఉపాధ్యాయులు భవనం వెంకటరెడ్డి అన్నారు. మాచవరంలో పూర్వపు విద్యార్థుల ఆత్మీయ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా సీనియర్ ఉపాధ్యాయులు భవనం వెంకటరెడ్డి దంపతులను శాలువాలతో పూలదండలతోఘనంగా సన్మానించారు. విద్యార్థులకు గురువు పై ఉన్న గౌరవం ఎప్పుడూ పెరుగుతూనే ఉంటుందని ఆనాడు బోధించిన పాఠాలను వారికి నేర్పిన మంచి మర్యాదలు ఈరోజు సమాజంలో ఒక్కొక్క విద్యార్థి ఉన్నత స్థానంలో ఉన్నారని తనకు చాలా సంతోషంగా ఉందని వెంకటరెడ్డి దంపతులు అన్నారు

## భారతదేశ మొదటి విద్యాశాఖా మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ 68 వ వర్ధంతి



**యానం ఫిబ్రవరి 22 (అఖండ భూమి న్యూస్):** మౌలానా అబుల్ కలాం ఆజాద్ 68 వ వర్ధంతి సందర్భంగా ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ప్రాంతీయ పరిపాలన అధికారి అంకిత్ కుమార్ ఐ.ఎ.ఎస్, ఎస్పీ-వరదరాజన్, కొల్లు ప్రసాద్,రాజు, తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంకిత్ కుమార్ మాట్లాడుతూ అబుల్ కలాం ఆజాద్ భారతీయ రచయిత- స్వాతంత్ర్య ఉద్యమ కార్యకర్త- రాజనీతిజ్ఞుడు ప్రఖ్యాత పండితుడు భారత జాతీయ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు- భారతదేశ తొలి విద్యాశాఖామంత్రి గా పనిచేసిన మహోన్నత వ్యక్తియని,ఆయన అసలు పేరు మోహియుద్దీన్, అహ్మద్ అబుల్ కలాం అనేది బిరుదని, ఆజాద్ కలంపేరని, అబుల్ కలాం అరబిక్ ఇంగ్లీష్-ఉర్దూ-హిందీ- పెర్షియన్-బెంగాలీ మొదలగు అనేక భాషలలో ప్రావిణ్యులని భారత ప్రభుత్వంలో 11 సంవత్సరాలపాటు విద్యాశాఖామంత్రిగా పనిచేసారని, భారతదేశంలో విద్యా పునాదిని స్థాపించడంలో ఆయన చేసిన కృషిని భారతదేశం అంతటా జాతీయ విద్యా దినోత్సవంగా జరుపుకుంటారని, 1992లో ఆయన మరణించిన దశాబ్దాల తర్వాత భారతదేశ అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్న లభించిందని ఈ సందర్భంగా అంకిత్ కుమార్ తెలిపారు.

## చిన్నింపేటలో భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా కార్యవర్గ సమావేశం

ముఖ్య అతిధిగా హాజరైనరాష్ట్ర ప్రధాన కార్యదర్శి కౌలూరి పతిరాజు

రైతు బిడ్డలు పెళ్ళికి నోచుకోవడం లేదంటూ ఆవేదన



**ఏలేశ్వరం, ఫిబ్రవరి 22 (అఖండ భూమి న్యూస్):** చిన్నింపేటలో ఆదివారం భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా అధ్యక్షుడు రాసంశెట్టి రాజా అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కౌలూరి పతిరాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యవసాయం అంటే చులకన అయిపోయిందని, వ్యవసాయం చేసేవారికి ఎవరు పిల్లనివ్వడం లేదని,వ్యవసాయ కుటుంబాలలో యువకులు 40 సంవత్సరాలు వచ్చినా పెళ్ళిళ్ళు కాక అలా ఉండిపోతున్నారని,ఇది చాలా దౌర్భాగ్య పరిణామం అని,పరిస్థితి ఇలాగే కొనసాగితే ముందు ముందు వ్యవసాయం చేసేవారు కరువౌతారని ఆవేదన చెందారు.ఈ భూమిపై ఉన్న జీవకోటికి ఆహారాన్ని పండించే రైతన్నలకు ఏమిటి ఈ దుస్థితి అని వాపోయారు.మారాలి మారకపోతే ఈ వ్యవసాయ వృత్తి వదిలి రైతులు పట్టణ దారి పడతారని,ఈ పరిస్థితి రాకుండా ఉండాలంటే ప్రభుత్వాలు వ్యవసాయం చేసేవారికి వారికి ప్రత్యేక రాయితీలు తీసుకురావాలని,వ్యవసాయం చేసే ప్రతి రైతుకు నెలకు 10 వేల రూపాయలు గౌరవ వేతనం చెల్లించాలని లేదా వ్యవసాయం చేసే రైతును పెళ్లి చేసుకునే యువతుల ఖాతాల్లో 10 లక్షల ఫిక్సడ్ డిపాజిట్ చేసే ఏర్పాటు చేయాలని,అంతే కాకుండా వ్యవసాయం చేసే కుటుంబాల వారికి ప్రభుత్వ ఉద్యోగాల్లో కోటా(రిజిస్ట్రేషన్) ఏర్పాటు చేయాలని లేదంటే వ్యవసాయం కనుమరుగు అవుతోంది అని ఈమేరకు ప్రభుత్వాలను కోరారు. జిల్లా అధ్యక్షుడు రాసంశెట్టి రాజా మాట్లాడుతూ వచ్చే నెల 4 న కిసాన్ సంఘ్ ఆవిర్భావ దినోత్సవం అని జిల్లాలో ఎక్కువ చోట్ల ఆవిర్భావ దినోత్సవం జరపాలని కార్యవర్గ సభ్యులను కోరారు.అలాగే ఈనెల 27,28 మార్చి1 న తెలంగాణ రాష్ట్రంలో అన్నోజిగూడలో జరుగు అఖిల భారత జాతీయ కార్యవర్గ సమావేశంలో పాల్గొని విజయవంతం చేయాలని సభ్యులను కోరారు.ఇంకా ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యల్లపు సూర్యనారాయణ,జిల్లా కార్యదర్శి ఆకుల హరిబాబు,జిల్లా కార్యవర్గ సభ్యులు జాజిమొగ్గల ఈశ్వర్,మాసిన రామసాయి,పెదిరెడ్ల గంగారావు,కాకిలేటి వీర్రాజు,కుంచే నాగేశ్వరరావు,రాయపురెడ్డి చక్రవర్తి,కందా వీరాస్వామి,తోలేటి గంగాధర్,రామకుర్తి రాజుబాబు,అడ్డాల త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

## సైడ్ కాలువలు లేక ఇబ్బంది పడుతున్న చాపల మడుగు ప్రజలు

రోడ్లపైనే ప్రవహిస్తున్న మురికి నీరు. అనారోగ్యానికి పాలవుతున్న ప్రజలు......

నిర్లక్ష్యం చూపుతున్న అధికారులు.....

**పుల్లల చెరువు ఫిబ్రవరి 22 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు మండలం చాపల మడుగు గ్రామంలో పారిశుద్ధ్యం అధ్వానంగా మారింది. మురికి నీరు చెత్తా చెదారం మెయిన్ రోడ్లపైనే దర్శనమిస్తోంది. ఇళ్లల్లో వాడుకున్న నీరు వర్షపు నీరు మురికి నీరు రోడ్లమీదనే పారుతా ఉన్నాయి. దోమలకు ఆవాసాలు మారుతున్నాయి. ఆ మురికి నీరు కంపు కొడుతున్నాయి. మురుగు నీరు మెయిన్ రోడ్లమీద నిలిచిపోవడం వంటి దృశ్యాలు సాధారణంగా మారిపోయాయి . ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్న ఈ పరిస్థితిని తొలగించేందుకు అధికారులు పట్టించుకోకపోవడం పలు విమర్శలు గుప్పిస్తున్నాయి. ఎర్రగొండపాలెం టు పుల్లలచెరువు వెళ్లే రహదారి మధ్యలో ఇలా మురికి నీరు పారడం చాలా విషాద కాదని చాపల మడుగు ప్రజలు ఆందోళనకు గురి అయ్యారు సైడ్ కాలవల లేక ఇంట్లో వాడుకున్న నీళ్లు రోడ్లపైకి వదిలారు. దీంతో రోడ్డుపైనే ప్రవహిస్తున్న మురికి నీరు స్పీడ్ బ్రేకర్ ని ఆనుకొని మురికినీరుగా మారి దుర్వాసనతో దుకాణాల ముందు వ్యాపారం కూడా లేకుండా సాగుతున్నాయి దీంతో దోమల వైనం తీవ్ర ఘటానికి చోటు చేసుకుంది.

**దోమల రాజ్యం.. వ్యాధుల భయం**

చాపలమడుగు మెయిన్ రోడ్డు మీద పారుతున్న మురికి నీరు దోమలు పెంపకానికి సహాయకంగా మారాయి ఫలితంగా డెంగ్యూ, మలేరియా, చికున్ గున్యా వంటి వ్యాధులు వ్యాపించేందుకు అనుకూల పరిస్థితులుఏర్పడుతున్నాయి.

**ప్రయాణం చేసే విద్యార్థుల ప్రజల ఆందోళన**

చాపలమడుగు మెయిన్ సెంటర్ అయిన బస్టాండ్ సైడ్ కాలవలు లేక మురికినీరుతో దుర్వాసన కొడుతూ బురదమయంతో మారడం ప్రజలని తీవ్ర ఇబ్బందులకి గురిచేస్తుంది. విద్యార్థులు స్టూడెంట్స్ డైలీ స్కూల్ లకి కాలేజీలకి వెళ్లాలంటే మెయిన్ సెంటర్ అయిన బస్టాండ్ కు వచ్చి ప్రయాణం చేయటానికి వేచి ఉండే స్థలము లేక మురికి నీరు పక్కనే బురదమయంలోని వేచి ఉండి ప్రయాణం చేసే పరిస్థితి చోటుచేసుకుంది. దీంతో మురికి నీరు ప్రవాహానికి దోమల భారీ ఎక్కువై అనారోగ్యానికి పాలవుతున్నామని చాపల మడుగు గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి చాపలమడుగు మెయిన్ రోడ్డుకి సైడ్ కాలవలు శాంక్షన్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.



## వినుకొండ మున్సిపల్ కమిషనర్ కె.శివరామ్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఆనంద ఆదివారం









**ఫిబ్రవరి 22 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పట్టణ ప్రాంతాల్లో ఉన్న ప్రజల కోసం రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ శాఖ ప్రతినెల రెండవ మరియు నాలుగో శనివారం పట్టణ ప్రాంతాల్లో ఆనంద ఆదివారం ( హ్యాపీ సండే) కార్యక్రమాన్ని నిర్వహించలని ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. కావున ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్,వినుకొండ శాసనసభ్యులు జీ వి ఆంజనేయులు మరియు పల్నాడు జిల్లా కలెక్టర్ ఱ జిల్లా మేజిస్ట్రేట్ కృతిక శుక్లా ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్ పర్సన్ డా॥షేక్ దస్తగిరి సూచనలతో వినుకొండ మున్సిపల్ కమిషనర్ కె శివరాం ప్రసాద్ ఆధ్వర్యంలో పట్టణంలోని వెల్లటూరు రోడ్ నందు గల శర్మ స్కూల్ నందు ఆనంద ఆదివారం (హ్యాపీ సండే) కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది . పట్టణ ప్రాంతాలు ఆర్థిక కార్యకలాపాలకు, ఆదాయం వృద్ధి మౌలిక వసతుల అభివృద్ధికి కేంద్రం మాత్రమే కాకుండా ప్రజల భావోద్వేగాలు, జీవన నాణ్యతను పెంపొందించేందుకు వేదికగా మారాలి అన్నది ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం. నగర జీవనశైలి వేగంగా మారుతున్న నేపథ్యంలో ప్రజల్లో ఆనందం సామాజిక అనుబంధం పెంపొందించాలన్న లక్ష్యంతో ఇవాళ్టి నుంచి ప్రారంభమైనదని రాష్ట్రవ్యాప్తంగా అన్ని పట్టణ ప్రాంతాల్లో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కమీషనర్ శివరామ్ ప్రసాద్ తెలిపారు. అర్బన్ యువత లో మానసిక, శారీరక ఆరోగ్యం, వారి జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ఈ హ్యాపీ సండే కార్యక్రమం ఉపయోగపడుతుందని అలాగే అందరినీ ఒక దగ్గర కూర్చోబెట్టి వారిలో కమ్యూనికేషన్ మెరుగుపరచవచ్చునని, పలు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటల,నిర్వహణ వలన పిల్లలు యువతలో ఉత్సాహం కలుగుతుందని శానిటరీ ఇన్స్పెక్టర్ ఇస్మాయిల్ తెలిపారు . ఈ కార్యక్రమంలో శానిటరీ సెక్రటరీలు, మేస్త్రీలు మరియు శర్మ స్కూల్ ప్రిన్సిపల్ శర్మ ,విద్యార్థులు ఉపాధ్యాయులు పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.కమీషనర్ శివరామ్ ప్రసాద్ తెలిపారు. అర్బన్ యువత లో మానసిక, శారీరక ఆరోగ్యం, వారి జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ఈ హ్యాపీ సండే కార్యక్రమం ఉపయోగపడుతుందని అలాగే అందరినీ ఒక దగ్గర కూర్చోబెట్టి వారిలో కమ్యూనికేషన్ మెరుగుపరచవచ్చునని,పలు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటల,నిర్వహణ వలన పిల్లలు యువతలో ఉత్సాహం కలుగుతుందని శానిటరీ ఇన్స్పెక్టర్ ఇస్మాయిల్ తెలిపారు . ఈ కార్యక్రమంలో శానిటరీ సెక్రటరీలు, మేస్త్రీలు మరియు శర్మ స్కూల్ ప్రిన్సిపల్ శర్మ ,విద్యార్థులు ఉపాధ్యాయులు పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆలమూరు నవ జనార్ధన స్వామివారి ఆలయంలో ఆధ్యాత్మిక వైభవం



**ఆలమూరు, ఫిబ్రవరి 22 (అఖండ భూమి న్యూస్):** ఆలమూరు జనార్ధన స్వామివారి ఆలయంలో ఆదివారం కాకినాడ శ్రీకృష్ణ పరివార్ సేవా సంఘం ఆధ్వర్యంలో భగవద్గీతా పారాయణ ఆధ్యాత్మిక కార్యక్రమం భక్తి శ్రద్ధలతో, అత్యంత వైభవంగా జరిగింది. ఆలయాల్లో భగవద్గీత పారాయణం ఆధ్యాత్మిక శక్తిని మానసిక ప్రశాంతతను పెంపొందిస్తుందని శ్రీకృష్ణ పరివార్ సేవా సంఘం సభ్యులు తెలిపారు. గతంలో హర్యానాలోని కురుక్షేత్ర, కాశీ, అయోధ్య,ధర్మస్థల, ఉడిపి తదితర క్షేత్రాలలో తమ సంఘం ఆధ్వర్యంలో భగవద్గీత పారాయణం నిర్వహించినట్లు వారు తెలిపారు. తమ సంఘంలో 1000 మంది వరకు సభ్యులు ఉన్నారని తెలిపారు. నేటి పారాయణానికి 60 మంది సభ్యులు హాజరైనట్లు తెలిపారు. తిరుమలలో నాదనీరాజనం కార్యక్రమంలో ఉదయాస్తమాన పారాయణ నిర్వహించినట్లు తెలిపారు. నారద మహర్షి చేత ప్రతిష్ఠించబడిన శ్రీదేవి భూదేవి సమేత జనార్ధన స్వామి వారి ఆలయంలో భగవద్గీత పారాయణం చేయడం సంతోషంగా ఉందని వారు తెలిపారు. శ్రీకృష్ణ సేవా సంఘం సభ్యులకు దేవస్థానం పాలకమండలి చైర్మన్ బైరిశెట్టి రాంబాబు సాదర స్వాగతం పలికి, భగవద్గీత పఠనం కార్యక్రమానికి తగిన ఏర్పాట్లు చేశారు.

## జగన్ పాపాల పాలన ఫలితమే ప్రజల్ని పట్టి పీడిస్తున్న రెవెన్యూ, ఇతర భూ సమస్యలు. ప్రత్తిపాటి


ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన మాజీమంత్రి ప్రత్తిపాటి.





**చిలకలూరిపేట ఫిబ్రవరి 22 (అఖండ భూమి న్యూస్):** పట్టణంలోని స్థానిక కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించి, ప్రజల నుంచి అర్జీలు ప్రత్తిపాటి స్వయంగా స్వీకరించారు. జగన్ పాపాల పాలన ఫలితమే ప్రజల్ని పట్టి పీడిస్తున్న రెవెన్యూ, ఇతర భూ సమస్యలని, వాటి పరిష్కారంపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి పెట్టారు అని తెలిపారు. ప్రజాసమస్యల పరిష్కార వేదిక (ప్రజాదర్బార్) లో భూ వివాదాలకు సంబంధించి ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రత్తిపాటి తెలిపారు. నియోజకవర్గంలో అక్రమ లేఅవుట్లకు ఆస్కారం లేకుండా రాజమార్గంలో అన్ని అనుమతులుండటమే అందరికీ మంచిదనీ అన్నారు. మాజీ అవినీతిమంత్రి, ఆమె అనుచరులు, కుటుంబసభ్యులు కాలువలు, చెరువులు, డొంకలు, జాతీయ రహదారి భూముల్ని కూడా ప్రజలకు అంటగట్టి పరారయ్యారన్నారు. ప్రజల నుండి వచ్చిన అర్జీలను పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.

## రీమలీ పూర్ణచంద్రరావు మృతి తీరని లోటు



**జి.మాడుగుల, ఫిబ్రవరి 22 (అఖండ భూమి న్యూస్):** జి.మాడుగుల మండలం సోలభం గ్రామానికి చెందిన రీమలీ పూర్ణచంద్రరావు గుండెపోటుతో మృతి చెందడం తీరని లోటని టమన్ టోన స్వచ్ఛంద సంస్థ మేనేజర్ మధుబాబు, జై భీమ్ సంఘం సభ్యులు తెలిపారు. ఆయన ఆకస్మిక మరణం కుటుంబ సభ్యులు, స్నేహితులు, సామాజిక వర్గాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. పూర్ణచంద్రరావు జై భీమ్ సంఘం సభ్యుడిగా, సోలభం ప్రాంతంలో అంబేద్కర్ భావజాల ప్రచారానికి కృషి చేసి, సంఘ బలోపేతానికి విశేషంగా పనిచేశారని పేర్కొన్నారు. అలాగే జి.మాడుగుల మండలంలో టమన్ టోన స్వచ్ఛంద సంస్థలో ప్రోక్యూర్‌మెంట్ మేనేజర్‌గా పనిచేసి పలు అభివృద్ధి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని సేవలందించారని తెలిపారు. సామాజిక కార్యక్రమాల్లో ఎప్పుడూ ముందుండే ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ మధుబాబు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మృతితో మండలంలో విషాదఛాయలు అలముకున్నాయి. కుటుంబానికి ధైర్యం కలగాలని వారు ప్రార్థించారు. పలువురు నాయకులు, గ్రామస్థులు కూడా ఆయనకు నివాళులు అర్పించారు.

## ఈతరం స్కూల్ 30వ వార్షికోత్సవంలో పాల్గొన్న : ప్రత్తిపాటి







**చిలకలూరిపేట ఫిబ్రవరి 22 (అఖండ భూమి న్యూస్):** నియోజకవర్గ పరిధిలోని నాదెండ్ల మండలం, సాతులూరు గ్రామంలో ఉన్న ఈతరం స్కూల్ 30వ వార్షికోత్సవం సందర్భంగా పాఠశాల డైరెక్టర్ బండారుపల్లి సత్యనారాయణ, మరో డైరెక్టర్ శివ రామ కృష్ణ ప్రసాద్ ల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థుల నృత్యపోటీలను తిలకించిన మాజీ మంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అనంతరం ప్రత్తిపాటి మాట్లాడుతూ సాతులూరులో 1300 పై చిలుకు విద్యార్థులు కలిగిన విద్యాసంస్థ ఉండడం ఎంతో గర్వకారణమని, 30 సంవత్సరాల నుండి విద్యాలయాన్ని అంచెలంచెలుగా అభివృద్ధి పరిచి, మెరుగైన ఫలితాలు సాధించడం గొప్ప విషయమని కొనియాడారు. పాఠశాల డైరెక్టర్లు బండారుపల్లి సత్యనారాయణ, పాటిబండ్ల శివ రామ కృష్ణ ప్రసాద్ (బాబు మాష్టారు) ల కృషి, పట్టుదల రాజీ లేనివని వారిని అభినందించారు. శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ను పాఠశాల యాజమాన్యం దుశ్శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు, పాఠశాల డైరెక్టర్లు బండారుపల్లి సత్యనారాయణ, పాటిబండ్ల శివ రామ కృష్ణ ప్రసాద్ (బాబు మాష్టారు), అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కసేనాపతి కన్నబాబు ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ సత్తెమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

--ప్రతిష్ట సందర్భంగా భారీ అన్నదానం

**కిర్లంపూడి, ఫిబ్రవరి 22 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా మండల కేంద్రమైన కిర్లంపూడి నుండి రాజుపాలెం వెళ్లే దారిలో ఉన్న అనిల్ పార్కింగ్ టైల్స్ వద్ద అధినేత సేనాపతి కన్నబాబు,విజయ దంపతుల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో శ్రీ సత్తెమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం కన్నుల పండుగ నిర్వహించారు.విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఆలయ వద్ద భారీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి ముద్రగడ గిరిబాబు,కిర్లంపూడి ఎంపీపీ తోట రవి,వీరవరం సొసైటీ అధ్యక్షుడు తోట గాంధీ,ప్రముఖ పారిశ్రామికవేత్తలు గణేశుల రాంబాబు,గణేశుల లక్ష్మణరావు,మాజీ సర్పంచ్ పెంటకోట నాగబాబు,కిర్లంపూడి సొసైటీ అధ్యక్షుడు కుర్ల చిన్నబాబు,టిడిపి నాయకులు తూము కుమార్,కాళ్ల వెంకటేష్, కిర్లంపూడి మాజీ సొసైటీ అధ్యక్షుడు చదలవాడ బాబి,జగ్గంపేట నియోజకవర్గ వైసీపీ ఇంటెలెక్చ్యువల్ మెంబెర్ వేగి రామకృష్ణ,శరకణం భద్రం,పెంటకోట శ్రీరాములు,దాడి



పెద్దబుజ్జి,గౌతు చిన్న,సంగన వెంకటేశ్వరరావు,కిర్లంపూడి,చిల్లంగి ,జగపతినగరం,రాజుపాలెం,రామకృష్ణాపురం తదితర చుట్టుప్రక్కల గ్రామాలకు చెందిన అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని



దర్శించుకుని అన్న ప్రసాదములు స్వీకరించారు.విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా కన్నబాబు స్నేహితులు,భక్తులు తగిన చర్యలు తీసుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ నిర్మాణకర్త, అనిల్ పార్కింగ్ టైల్స్ అధినేత సేనాపతి కన్నబాబు మాట్లాడుతూ కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా పేరుగాంచిన శ్రీ సత్తెమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి విచ్చేసిన ప్రముఖులకు,పెద్దలకు,భక్తులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

# హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారులకు పెట్రోల్ పోయొద్దు

జిల్లాలో నిబంధనలను కఠిన తరం చేస్తూ, కలెక్టర్ ఆదేశాలు....

**భువనగిరి ఫిబ్రవరి 22. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లాలో రహదారి భద్రతే లక్ష్యంగా జిల్లా యంత్రాంగం కీలక నిర్ణయం తీసుకుంది. ద్విచక్ర వాహనదారులు విధిగా తలకు హెల్మెట్ ధరించేలా ప్రోత్సహించేందుకు జిల్లా కలెక్టర్ హనుమంతరావు సరికొత్త ఆదేశాలను జారీ చేశారు. ఇకపై జిల్లాలోని అన్ని పెట్రోల్ బంకులలో తనకు హెల్మెట్ ధరించని వాహనదారులకు చుక్కెదురుకానుంది. జిల్లాలో రహదారి ప్రమాదాలను కట్టడి చేసి, వాహనదారుల ప్రాణాలకు రక్షణ కల్పించడానికి ఈ కీలక నిర్ణయం వెనుక ఉన్న ముఖ్య ఉద్దేశంగా తెలుస్తోంది. కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం నాడు జిల్లా పౌరసరఫరాల శాఖ జిల్లాలోని అన్ని పెట్రోల్ బంకు నిర్వాహక్కులకు కీలక సూచనలు జారీ చేస్తూ, సర్క్యులర్ విడుదల చేశారు. అవగాహన కల్పించిన పితప్ప పెట్రోల్ పోసేలా ఈ నిర్ణయం తీసుకున్నారు. తలకు హెల్మెట్ లేకుండా పెట్రోల్ కోసం వచ్చే వాహనదారులకు హెల్మెట్ యొక్క ప్రాధాన్యతను వివరించి, తప్పనిసరిగా ధరించేలా అవగాహన కల్పించేలా మార్గదర్శకాలు విడుదల చేశారు. ప్రతి పెట్రోల్ బంక్ ప్రాంగణంలో హెల్మెట్ ధరించండి, విలువైన ప్రాణాలను రక్షించుకోండి అనే సందేశం తో కూడిన బోర్డులను స్పష్టంగా కనిపించేలా ఏర్పాటు చేయాలని సూచించారు. పెట్రోల్ బంకు సిబ్బంది వాహనదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తేనే, నిబంధనలు పాటించేలా చూడడం నిర్వాహకుల బాధ్యత అని ఆదేశాలలో పొందుపరిచారు. హెల్మెట్ ధరించడం కేవలం జరిమానాల నుండి తప్పించుకోవడం కాదని, వాహనదారులు తమ కుటుంబానికి ఇచ్చే భరోసా అని ప్రతి పౌరుడు, రహదారి నిబంధనలను పాటించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కోరారు. హెల్మెట్ ధరించని వ్యక్తులు పెట్రోల్ కోసం వస్తే, హెల్మెట్ ధరించేలా అవగాహన కల్పించేందుకు పెట్రోల్ బంకులలో తక్షణమే తీసుకోవాలని ఆదేశించారు. నిబంధనలను అతిక్రమిస్తే పెట్రోల్ బంకు యాజమాన్యాలు, వాహనదారులపై



చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# 50 సంవత్సరాలకు కలిసిన పూర్వ విద్యార్థులు

గోల్డెన్ జూబ్లీ ఆత్మీయ సమ్మేళనం..

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ ఫిబ్రవరి 22 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, ఆర్మూర్ లో విద్యాబుద్ధులు నేర్చుకున్న పూర్వ విద్యార్థులు 50 ఏళ్ల తర్వాత ఒకే చోట కలిసిన అపూర్వ కలయిక. ఆర్మూర్ పట్టణంలోని జిల్లా పరిషత్ హైయర్ సెకండరీ స్కూల్ (బాలుర)లో 1975 -76 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు 50 సంవత్సరాల తర్వాత ఆత్మీయ సమ్మేళనంలో కలిశారు. పట్టణంలోని క్షత్రియ మినీ ఫంక్షన్ హాల్ లో ఆదివారం గోల్డెన్ జూబ్లీ ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. 50 ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థులందరూ ఒకే చోట కలిసి పాత రోజుల్లో జరిగిన విద్యాభ్యాసం గురించి చర్చించుకున్నారు. ఆ రోజుల్లోనీ క్రమశిక్షణ, గురువుల పట్ల గౌరవభావం తదితర అంశాలు, చిలిపి చేష్టలను గుర్తుచేసుకొని నవ్వుకున్నారు. ఆ రోజుల్లో హైయర్ సెకండరీ చదువుకుంటే




సమాజంలో ఉన్న గౌరవాన్ని పంచుకున్నారు. కుటుంబాల సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ పూర్వ విద్యార్థుల్లో అనేకమంది ఉన్నత ఉద్యోగాలు సాధించి పదవి విరమణ చేశారు. కాబట్టి ప్రస్తుతం ఏం చేస్తున్నారన్న విషయాలను స్నేహితులతో పంచుకున్నారు. ఒకరి కష్టసుఖాలు మరొకరు తెలుసుకున్నారు. 50 ఏళ్ల తర్వాత కలిసిన స్నేహితులందరూ ఒకే చోట కలిసి సహపంక్తి భోజనం చేసి ఆనందంగా, ఉల్లాసంగా గడిపారు. ఈ సమ్మేళనంలో 30 మంది పూర్వ విద్యార్థులు కలిసి ఆ రోజుల్లో విద్యాబుద్ధులు నేర్పించిన గురువులు శంకరయ్య, సుధాకర్, మార్కండేయ, రవీంద్ర మోహన్ లను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఇక శేషజీవితా న్ని సమాజసేవ కార్యక్రమాలు చేయడానికి నిర్ణయించుకున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సుదర్శన్, రమేష్ బదామి, కర్తన్ కిషన్, మధుసూదన్, జి మోహన్, ఆనంద్ కుమార్ గుప్తా, జెస్సు వినయ్, ఎం రాజేశ్వర్, లక్ష్మణ్, ఎస్ మోహన్, డి. గంగాధర్, కే సూర్య ప్రకాష్, పి. జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆకాంక్షలకు అనుకూలంగా పనిచేసి, పదవులకు వన్నె తేవాలి

కురుమ సంఘం నాయకుల పిలుపు...

**ఆలేరు ఫిబ్రవరి 22. (అఖండభూమి న్యూస్):** ప్రజల ఆకాంక్షలకు అనుకూలంగా పనిచేసి, ప్రజల హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించాలని కురుమ సంఘం నాయకులు అన్నారు. ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డులలో మున్సిపల్ కౌన్సిలర్ గా విజయం సాధించిన పల్ కౌన్సిలర్లను, మున్సిపల్ చైర్మన్ ను వారు సాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 12 వార్డులలో ఐదు స్థానాలను కురుమ సామాజిక వర్గానికి చెందిన నాయకులు ఎన్నిక కావడం గొప్ప విషయం అని అన్నారు. ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేసి, ప్రజల హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బీజని బాలమణి భాస్కర్, జెట్ట నీరజ సిద్ధులు, బీజని కళ్యాణి మధు, మల్లెల సరిత శ్రీకాంత్, జూకంటి సంపత్, కురుమ సంఘం నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.





# సొంత డబ్బులతో ఇచ్చిన హామీని నెరవేర్చిన మున్సిపల్ వైస్ చైర్మన్



**ఆలేరు ఫిబ్రవరి 22. (అఖండభూమి న్యూస్):** గత మున్సిపల్ ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని ఆరో వార్డు లో గల న్యూ శాంతినగర్ కాలనీలో మురుగు నీటిని తరలించేందుకు మున్సిపల్ వైస్ చైర్మన్ అంగిడి ఆంజనేయులు తన సొంత డబ్బులతో చేపట్టారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ ఇచ్చిన హామీ మేరకు పనులు చేయడం సంతోషకరమని అన్నారు. భవిష్యత్తులోనూ తమ సమస్యల పరిష్కారం కోసం చొరవ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

# వివాహ విందుకు హాజరై ఆశీర్వదించిన మాజీ జెడ్పీటిసి తీగల తిరుమల్ గౌడ్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఫిబ్రవరి 22 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రానికి చెందిన కంది బాలమణి ,విజయలక్ష్మి భూపాల్ రెడ్డిల కుమారుడు సాయిరెడ్డి ,-గౌతమిల వివాహ విందుకు రెడ్డి ఫంక్షన్ హాల్ లో హాజరై నూతన వధువులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాచారెడ్డి మాజీ కో-ఆపరేటర్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆబ్రబోయిన స్వామి, డైరెక్టర్ గోపాల్ రెడ్డి, కే శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అమరవీరుల ఆశయ సాధన కోసం పునరంకితం అవుదాం

పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చిన జహంగీర్....


**చౌటుప్పల్ ఫిబ్రవరి 22. (అఖండభూమి న్యూస్):** పాలక ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు ప్రజలను చైతన్యవంతం చేస్తూ, తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన అమరవీరుల ఆశయ సాధన కోసం పార్టీ శ్రేణులు పునరా అంకితం అవుదామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జహంగీర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని రెడ్డి బావి సమీపంలో అమరజీవి కందాల రంగారెడ్డి 41 వ వర్ధంతి సందర్భంగా ఆయన స్మారక స్థూపానికి పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ సమయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి స్వర్గీయ ఎలిమినేటి మాధవరెడ్డి పై కాంగ్రెస్ గుండాలు చేసిన హత్యా ప్రయత్నాన్ని అడ్డుకుంటూ, కాంగ్రెస్ గుండాల చేతిలో కందాల రంగారెడ్డి మరణించిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. రంగారెడ్డి ఆశయ సాధన కోసం సిపిఎం పార్టీ నిరంతరం కృషి చేస్తూ, చౌటుప్పల్ మండలంలో బలమైన పార్టీగా నిర్మాణం చెందిందని తెలిపారు. పాలక ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొడుతూ, పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేస్తూ, దేశంలో దోపిడి రహిత సమసమాజ నిర్మాణం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు కొండమడుగు నరసింహ, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, కీసరి నర్సిరెడ్డి, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పలు కార్యక్రమాలలో పాల్గొన్న గొంగిడి దంపతులు








**యాదగిరిగుట్ట ఫిబ్రవరి 22. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని మల్లాపూర్ గ్రామానికి చెందిన నమస్తే తెలంగాణ ఫోటోగ్రాఫర్ శ్రీనివాస్ కుమార్తె వివాహ వేడుకలకు ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ ఆలేరు నియోజకవర్గ ఇంఛార్జి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆలేరు మండలంలోని గోలనుకొండ గ్రామానికి చెందిన నవీన్ గౌడ్ సుమారు తన 100 మంది అనుచరులతో కలిసి మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. గుండాల మండలంలోని అనంతరం గ్రామానికి చెందిన గుర్రం వెంకట్ రెడ్డి కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని గొంగిడి సునీత మహేందర్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, వధూవరుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు , తదితరులు పాల్గొన్నారు.....

# మాచవరంలో ఉచిత కంటి వైద్య శిబిరం 116 మందికి పరీక్షలు

**మాచవరం ఫిబ్రవరి 22 (అఖండ భూమి న్యూస్):** మాచవరం గ్రామ సచివాలయంలో నరసరావుపేట ఎంవీ రెడ్డి కంటి వైద్యశాల వారి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని మాచవరం గ్రామ సర్పంచ్ రాగిడి నరేష్ ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో 116 మంది నీ పరీక్షించగా 44 మందికి శుక్లాలు ఉన్నాయని వీరికి మెరుగైన వైద్యం నిర్వహించేందుకు నరసరావుపేట వైద్యశాలకు రిఫర్ చేశారు. మిగతా వారికి పరీక్షలు నిర్వహించి కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఎం వి రెడ్డి కంటి వైద్యశాల డాక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు



# 80 బన్నూరు గ్రామంలో ఓ.హెచ్.ఎస్.ఆర్ నీళ్ల ట్యాంక్ ప్రారంభించిన..!మాండ్ర ఎమ్మెల్యే గిత్త..!!



**నందికొట్కూరు ఫిబ్రవరి 22 (అఖండ భూమి న్యూస్):** జూపాడు బంగ్లా మండల పరిధిలోని 80 బన్నూరు గ్రామంలో 40 లక్షల 10 వేల రూపాయలతో నూతనంగా నిర్మించిన ఓ.హెచ్.ఎస్.ఆర్ ట్యాంక్ ను నంద్యాల పార్లమెంట్ టి.డి.పి ఇన్చార్జి మాండ్ర.శివానందరెడ్డి,నందికొట్కూరు నియోజకవర్గం శాసనసభ్యులు గిత్త జయసూర్య రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో నందికొట్కూరు మండల కన్వీనర్ మాండ్ర.సురేంద్ర రెడ్డి,మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం.ప్రసాద్ రెడ్డి,ఖాతా.రమేష్ రెడ్డి,బీ.సీ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం.వెంకటేశ్వర్లు,కట్ట. పరమేశ్వర్రెడ్డి,చైర్మన్, పిక్కిలి. శ్రీనివాసులు,రమణారెడ్డి,శేఖర్ గౌడ్,కే.బాబు,వేణుగోపాల్ రెడ్డి,నారాయణరెడ్డి,దొరబాబు రెడ్డి,చెంచు.పుల్లన్న,తెలుగుదేశం మండల నాయకులు,కార్యకర్తలు, ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ప్రక్షాళనకు సిద్ధమైన ప్రభుత్వం

**ఆలేరు ఫిబ్రవరి 22..(అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల వ్యవస్థను ప్రక్షాళన చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం నడుము బిగించింది. ఈ చర్యలలో భాగంగా దశాబ్దాలుగా కొనసాగుతున్న ఎంపీటీసీ, జడ్పిటిసి వ్యవస్థలను రద్దు చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని సమాచారం. ప్రస్తుతం ఉన్న మూడంచల పంచాయతీరాజ్ వ్యవస్థలో ఎంపీటీసీలు, జడ్పిటిసి లకు నామమాత్రపు అధికారాలే ఉంటున్నాయి అనేది జగమెరిగిన సత్యం. వారి వలన ప్రజలకు సైతం లాభం తక్కువగా ఉందనే అభిప్రాయంతో ప్రభుత్వం ఈ సాహసోపేతమైన నిర్ణయం తీసుకుంటుంది. ఈ నిర్ణయం అమల్లోకి వస్తే తెలంగాణ రాష్ట్రంలో పెద్ద మార్పు రానుంది అనేది పలువురి అంచనా.




# పచ్చని కాపురంలో చిచ్చు పెట్టిన సామాజిక మాధ్యమం




**రంగారెడ్డి ఫిబ్రవరి 22 (అఖండ భూమి న్యూస్):** ఏడేళ్ల క్రితం పెద్దలను ఎదిరించి, ప్రేమ వివాహం చేసుకున్న జంటను సామాజిక మాధ్యమం విడదీసి, పచ్చని సంసారంలో చిచ్చుపెట్టిన ఘటన రంగారెడ్డి జిల్లా శంకరపల్లి మండలంలోని పర్వేద గ్రామంలో జరిగింది. వివరాలలోకి వెళ్తే సామాజిక మాధ్యమంలో చురుకుగా ఉండే భార్యకు ఓ యువకుడితో పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం కాస్త వివాహేతర సంబంధం గా మారింది. విషయం తెలుసుకున్న భర్త భార్యను పలుమార్లు పద్ధతి మార్చుకోమని హెచ్చరించారు. ప్రియుడి మోజులో ఉన్న భార్య ప్రేమించి పెళ్లి చేసుకున్న భర్త మాట కాదని, ప్రియుడితో కలిసి హత్యకు పాల్పడింది.....

# పలు కార్యక్రమాలలో పాల్గొన్న క్యామ







**ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 22. (అఖండభూమి న్యూస్):** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లోని పలువురి వివాహాలు ఆదివారంనాడు వేరువేరు ప్రాంతంలో జరిగాయి. ఈ వివాహ వేడుకలకు భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి క్యామ మల్లేశం హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అనంతరంనార్సింగ్ మున్సిపాలిటీ పరిధిలోని మంచిరేవులలో శ్రీశ్రీశ్రీ మంచిరేవుల మల్లికార్జున స్వామి భ్రమరాంబికా వారి కళ్యాణ మహోత్సవ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. తదనంతరం మణికొండలో నూతనంగా ఏర్పాటు చేసిన హస్తి (ది ఒరిజినల్ అరోమా) రెస్టారెంట్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ యేగ్గే మల్లేష్, నాయకులు చిన్న శ్రీశైలం యాదవ్, రాజేంద్రనగర్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కప్లాపూర్‌లో ఇందిరమ్మ ఇల్లు మార్పిడి కలకలం

లబ్ధిదారుల ఎంపికపై గ్రామంలో చర్చనీయాంశం



**గండీడ్, ఫిబ్రవరి 22 (అఖండ భూమి న్యూస్):** గండీడ్ మండల పరిధిలోని కప్లాపూర్ గ్రామంలో ఇందిరమ్మ గృహ కేటాయింపుపై వివాదం రేగింది. ఇంతకుముందు ఆమోదం పొందిన లబ్ధిదారురాలు పాల భార్గవి హన్మిరెడ్డి ఇల్లు నిర్మాణం చేపట్టకపోవడంతో ఆ గృహాన్ని రద్దు చేసి, పల్లె మాధవి భర్త తిరుపతిరెడ్డి ఇంటికి మళ్లించినట్లు గ్రామస్థులు తెలిపారు. కొత్త లబ్ధిదారుని ఇంటికి అధికారిక గుర్తింపుగా ముగ్గు వేసి కార్యక్రమం నిర్వహించారు. ఈ మార్పిడి ప్రక్రియ గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. లబ్ధిదారుల ఎంపికలో స్పష్టత, పారదర్శకత పాటించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు, మాజీ ఎంపీటీసీ ఎం. ఆశన్న, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కే. అనంతయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఈ. శ్రీనివాస్, పల్లె బిచ్చమ్మ, మేస్త్రి చారీ, ఎం. ఆప్పి తదితరులు పాల్గొన్నారు. ఇందిరమ్మ గృహాల కేటాయింపులో అధికారుల పర్యవేక్షణ మరింత కట్టుదిట్టంగా ఉండాలని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు.

# అంశం: వందేమాతరం




శీర్షిక: నిత్య నూతన గీతం
అక్షయ నవమి శుభ సందర్భంగా
వెలిసిన గీతం వందేమాతరం
దేశభక్తి భావన రగిలించె గీతం
వందేమాతరం
దేశస్వాతంత్ర సాధనకు నడుం కట్టి
గొంతు విప్పిన వారందరికీ స్ఫూర్తినిచ్చిన
గేయం వందేమాతరం.
బంకింమ్ చంద్ర చటర్జీ కలం నుంచి
జాలు వారిన అక్షర జ్ఞానం
వందేమాతర గేయం
భారతీయుడిగా పుట్టిన ప్రతివాడి గుండెల్లో
పలికిన ఘీంకారమే వందేమాతర గేయం
భారతమాత ముద్దుబిడ్డల భక్తిమంత్రం
బ్రిటిష్ వారి గుండెల్లో సింహ స్వప్నమై
నిలిచిన సమర నినాదమంత్రం
మనమంతా ఐక్యమత్యంతో ఉండాలని కోరుకునే అమృత గీతం.
భారతదేశ ఔన్నత్యాన్ని తెలిపే మధుర గీతం.
బ్రిటిష్ పాలనకు చరమగీతం పాడిన
గేయం వందేమాతరం
భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమానికి
స్ఫూర్తినిచ్చిన గేయం వందేమాతరం.
రచన: మంజుల పత్తిపాటి
మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్
యాదాద్రి భువనగిరి జిల్లా
తెలంగాణ రాష్ట్రం
చరవాణి 9347042218

# దోమకొండలో కంపు కొడుతున్న ప్రధాన డ్రైనేజ్ లు..!

డ్రైనేజీల్లో పేరుకుపోయిన దుర్గంధం..

ప్రధాన డ్రైనేజీల్లో దోమలు వృద్ధి ..

దోమకొండలో పెరుగుతున్న డెంగ్యూ, మలేరియా కేసులు..

సలహాలు లేవు, సూచనలు కరువు..

పట్టించుకోని ప్రత్యేక అధికారులు,.







**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఫిబ్రవరి 22 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో ప్రధాన డ్రైనేజీలు మురికి పేరుకుపోయి కంపు కొడుతున్నాయి. దోమకొండ శివరాం మందిర్ సమీపంలోని ప్రధాన మురికి కాలువ గ్రామ చివరి వరకు ఉన్న ప్రధాన మురికి కాలువ డ్రైనేజీలో మురికి పేరుకుపోయి అటుగా వెళుతున్న వారికి తో పాటు పరిసర ప్రాంతాల నివాస గృహాలకు మురికి కంపుతో అల్లాడుతున్నారు. ఇటీవల దోమకొండ మండల కేంద్రంలో అత్యధికంగా దోమలు వృద్ధి చెంది డెంగ్యూ, మలేరియా, ఇతర వ్యాధుల బారిన ప్రజలు పడి అల్లాడుతున్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులకు బారులు తీరుతున్నారు. కొందరు జ్వరంతో ఆసుపత్రులకు రావడంతో సరైన చికిత్సలు అందకపోవడంతో ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లి అప్పుల పాలు అవుతున్నారు. ఇకనైనా గ్రామపంచాయతీ, పాలకవర్గంతోపాటు, వైద్య సిబ్బంది ప్రజలకు సలహాలు సూచనలతో పాటు పరిసరాలను ప్రజలు పరిశుభ్రంగా ఉంచాలని డిమాండ్ చేస్తున్నారు. కామారెడ్డి జిల్లాలో నే అతి పెద్ద మేజర్ పంచాయతీ అయినా దోమకొండలో ఇలాంటి పరిస్థితులు తలెత్తడంతో ప్రజలు ప్రధాన కాలువల పరిశుభ్రం చేయడంలో నిర్లక్ష్యంపై చర్చించుకుంటున్నారు. మండల ప్రత్యేక అధికారి దృష్టి కేంద్రీకరించాలన్నారు. వైద్య సిబ్బంది ప్రజలకు తీసుకోవాల్సిన సలహాలు సూచనలను దోమకొండ లో పలు వార్డుల ప్రజలకు సూచించాలని కోరుతున్నారు. పాత తాలూకా కేంద్రమైన దోమకొండలో మున్సిపాలిటీకి తీసుకోకుండా అత్యధిక జనాభా కలిగి ఉందని ప్రజలు ఆరోపిస్తున్నారు. పచ్చదనం, పరిశుభ్రతతో పాటు త్రాగునీరు, వేసవి కాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై సూచనలు అందించాలని కోరుతున్నారు.

# విద్యతో పాటు సంస్కారం అందించే శిశు మందిరాలు సమాజానికి దిక్సూచి

గద్వాలలో క్యాంపస్ నిర్మాణానికి భూమి

కేటాయింపుపై కలెక్టర్‌తో చర్చిస్తా -- హామీ





**మహబూబ్ నగర్. ఫిబ్రవరి 22. అఖండ భూమి న్యూస్ :** మహబూబ్‌నగర్ పట్టణం అప్పనపల్లి ప్రాంతంలోని బృందావన్ కన్వెన్షన్ లో ఆదివారం నిర్వహించిన శ్రీ సరస్వతి విద్యాపీఠం -- పాలమూరు విభాగం సంఘ జన్మ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా పూర్వ విద్యార్థులు, పూర్వ ఆచార్యుల మహాసమ్మేళనం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. పలువురు విద్యావేత్తలు, పూర్వ విద్యార్థులు, సామాజిక ప్రముఖులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన నాయకుడు శిశు మందిరాల సేవలను ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేద--ధనిక అనే తేడా లేకుండా ప్రతి బాలబాలికకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో శిశు మందిరాలు దశాబ్దాలుగా సేవలందిస్తున్నాయని తెలిపారు. కేవలం పాఠ్యపుస్తక విద్యకే పరిమితం కాకుండా సంస్కారం, క్రమశిక్షణ, దేశభక్తి వంటి విలువలను బోధిస్తూ సమాజానికి ఆదర్శ పౌరులను తయారు చేస్తున్నాయని అన్నారు. “విద్యార్థి వ్యక్తిత్వ వికాసానికి మూలాధారం సంస్కారం. ఆ సంస్కారాన్ని బలంగా నాటేది శిశు మందిరాలే” అని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన పేద విద్యార్థులకు విద్యతో పాటు నైతిక విలువలు అందించడం ద్వారా వారి జీవితాలను మార్చే శక్తి ఈ విద్యాసంస్థలకుందని వివరించారు. శిశు మందిరాలలో చదివిన పూర్వ విద్యార్థులు నేడు వివిధ రంగాలలో ఉన్నత హోదాల్లో ఉన్నారని, ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో కీలక స్థానాల్లో సేవలందిస్తున్నారని చెప్పారు. ప్రైవేటు విద్యాసంస్థలతో పోటీ పడుతూ నాణ్యమైన బోధన అందించడం శిశు మందిరాల ప్రత్యేకత అని అభిప్రాయపడ్డారు. పూర్వ విద్యార్థులు తమ విద్యాసంస్థ పట్ల చూపుతున్న అనుబంధం, కృతజ్ఞతాభావం ఆదర్శప్రాయమని కొనియాడారు. గద్వాలలో శిశు మందిరం స్వంత క్యాంపస్ నిర్మాణానికి పూర్వ విద్యార్థులు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. ఇందుకు అవసరమైన భూమి కేటాయింపుపై జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి, ప్రభుత్వ భూమి అనుకూలంగా ఉన్న ప్రదేశాన్ని గుర్తించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. శిశు మందిరాల అభివృద్ధి కోసం తన వంతు పూర్తి సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పూర్వ ఆచార్యులను సన్మానించి స్మృతిచిహ్నాలు అందజేశారు. పూర్వ విద్యార్థులు తమ విద్యా జ్ఞాపకాలను పంచుకుని భావోద్వేగానికి లోనయ్యారు. శతాబ్ది ఉత్సవాల సందర్భంగా విద్యా సేవల పట్ల అంకితభావాన్ని మరింత బలోపేతం చేయాలని ప్రతిజ్ఞ చేశారు.

# పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

జనసేన పార్టీ నాయకురాలు సరిత మానేకర..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఫిబ్రవరి 22 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా లింగంపేట మండల కేంద్రంలో జనసేన పార్టీ నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జనసేన పార్టీ వీర మహిళ నాయకురాలు సరిత మానేకర్ హాజరై మాట్లాడుతూ ఫిబ్రవరి 26వ తేదీ నుంచి జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాలు ప్రారంభం కాబోతున్నాయని, లింగంపేట మండలంలోని ప్రతి గ్రామం నుంచి భారీ సంఖ్యలో క్రియాశీలక సభ్యత్వాలను తీసుకోవాలని పేర్కొన్నారు. జనసేన పార్టీ ప్రతి ఒక్క కార్యకర్తకి అండగా నిలుస్తుందని, ప్రతి ఒక్కరూ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు జాజారి దినేష్, జీవన్ నాయక్, ప్రసాద్, అరవింద్, మల్లికార్జున్ , సంజీవులు, అనిల్, నర్సింలుతదితరులు పాల్గొన్నారు.

# షెడ్యూల్ క్యాస్ట్ జెఎసి రాజు దాన ఖర్చులకు 2000 ఆర్థిక సహకారం



**భద్రాచలం,ఫిబ్రవరి 22,(అఖండ భూమి న్యూస్):** నెల్లిపాక గ్రామానికి చెందిన భద్రాచలం నలుమూలల దళిత ఉద్యమాలలో చురుకుగా పనిచేసిన దళిత ఉద్యమ నేత స్నేహ శీలి పెట్టం రాజు అకాల మరణం దళిత జాతికి తీరనిలోటని షెడ్యూల్ క్యాస్ట్ జేఏసీ తమ ప్రగాఢ సానుభూతిని ప్రకటించింది. నెల్లిపాక లో ఉన్న పార్థివ దేహానికి పూలమాలలు వేసి షెడ్యూల్ క్యాస్ట్ జెఎసి నాయకులు జోహార్లు అర్పించారు. షెడ్యూల్ క్యాస్ట్ జేఏసీ తరపున పెట్టెం రాజు దాన కర్చుల నిమిత్తం 2000రూపాయలు సహకారం అందించారు. ఈ సందర్భంగా షెడ్యూల్ క్యాస్ట్ జేఏసీ తరపున నాయకులు అల్లాడి పొత్రాజు ,గడ్డం సుధాకర్ రావు, ఏవి రావు , మృతదేహాన్ని పరామర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం వారు మాట్లాడుతూ పెట్టం రాజు మరణం అత్యంత బాధాకరమని అందరితో స్నేహపూర్వకంగా ఉంటూ అనేక దళిత ఉద్యమాలు తనదైన పాత్రను పోషించిన వ్యక్తి పెట్టం రాజు అని కులవ్యక్షిత అంటరానితనం రూపుమాపేందుకు జరిగిన ఉద్యమాలకు ఆయన పాత్ర ఎనలేనిదని వారు అన్నారు. ఆయన మన మధ్య లేకపోవడం బాధాకరమని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని వారు తెలిపారు. భద్రాచలం తొలి తరం నాయకులలో ఆయన ఒకడని ఎ టువంటి బేధ అభిప్రాయాలు లేకుండా అందరితో తలలో నాలుకల ఉండేవాడని కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ చివరికి తుది శ్వాస విడిచాడని పెట్టెం రాజు మరణం పట్ల షెడ్యూల్ క్యాస్ట్ జేఏసీ నివాళులు అర్పిస్తుందని వారు అన్నారు. నివాళులు అర్పిస్తున్న వారిలో ప్రముఖ సీనియర్ న్యాయవాది అవులూరి సత్యనారాయణ, న్యాయవాది సాధన పల్లి సతీష్, పూస శ్రీను, రావులపల్లి తిరుపతి, బసవరాజు, కోట దిలీప్, కోగిల గాంధీ, బుయ్యన వీరబాబు, చిధర్ గడ్డ శేఖర్ తదితరులు పెట్టాం రాజుకు నివాళులు అర్పించారు.

# ఎమ్మెల్యే రమణారెడ్డి జోలికి వస్తే సహించేది లేదు

కామారెడ్డి బిజెపి జిల్లా అధ్యక్షుడు నీలం చిన్నరాజు లు..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఫిబ్రవరి 22 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి శాసన సభ్యులు శ్రీ కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై శనివారం కాంగ్రెస్ గుండా దాడి కి నిరసనగా, జరిగిన పరిణామాలపై ఇక సహించేది లేదని బీజేపీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు అన్నారు. ఆదివారంవిలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా మాట్లాడారు. చర్చకు రమ్మంటే క్యాంపు కార్యాలయంలోకి దాడి కి వచ్చారు. ఆరోపణలు చేసిన వ్యక్తి రావాలని పిలుపునిస్తే కాంగ్రెస్ నాయకులను వెంట వేసుకొని వచ్చి డ్రామాలు చేశారు. మా నాయకుడు ఎమ్మెల్యే రమణ రెడ్డికి ప్రాణ హాని ఉంది అని అన్నారు. వారికి తగు రక్షణ కల్పించాలన్నారు. నిన్న క్యాంపు కార్యాలయంపై దాడి జరిగిన తర్వాత రమణ రెడ్డికి మద్దతుగా కామారెడ్డి కి బయల్దేరిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్, రావు, మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ ని, ఎమ్మెల్యే లు రాకేష్ రెడ్డి, పాయల్ శంకర్ గారిని, ఎమ్మెల్సీ అంజిరెడ్డి ని, బీజేపీ సీనియర్ నాయకులు ఎండల లక్ష్మీనాయణ ని మార్గ మధ్యలో అడ్డుకొని అరెస్ట్ చేసి కామారెడ్డి కి రానీయకుండా అడ్డుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఎన్ని అరెస్ట్ లు చేసిన నీతిగా ఉన్న రమణ రెడ్డి జోలికి వస్తె ఊరుకునేది లేదని ఆయన వెంట బీజేపీ పార్టీ మొత్తం ఉందని అన్నారు. భవిష్యత్తులో ఇకనుండి జరిగే అవినీతిపై తనదైన శైలిలో ముందుకు వెళ్లి అడ్డుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కౌన్సిలర్ లు పాల్గొన్నారు.

# అంబారీపేట గ్రామంలో ప్రారంభమైన రేణుక ఎల్లమ్మ ఉత్సవాలు

అంబరాన్ని అంటిన ఎల్లమ్మ ఉత్సవాలు సంబరాలు..





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఫిబ్రవరి 22 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా దోమకొండ. మండలంలోని అంబారిపేట్ గ్రామంలో రేణుక ఎల్లమ్మ ఆలయం 6 వ వార్షికోత్సవం సందర్భంగా గౌడ సంఘం అధ్యక్షుడు రంగోలి మైసా గౌడ్, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఉత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభించారు. మహా యజ్ఞం కార్యక్రమంలో ప్రత్యేక పూజలు చేసి, గ్రామదేవతలకు మహిళలతో బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. సోమవారం రోజున పుట్ట బంగారము తెచ్చుట, ఏడు అంతరాల బోనం, ఎరుకలి బుట్ట, ఎల్లమ్మ తల్లికి బోనాలు తీయుట, 24వ తేదీ మంగళవారం రోజున రేణుక ఎల్లమ్మ జమదగ్నిల కళ్యాణం వేడుకలు అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. బుధవారం రోజున తిరుగు బోనాలు విందు కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రంగోలి సత్య గౌడ్, గౌడ సంఘం సభ్యులు రంగోలు శ్రీనివాస్ గౌడ్, మైసా గౌడ్, లింగా గౌడ్, ఈశ్వర్ గౌడ్, తదితరులు , గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన బిక్షమయ్య



**ఆలేరు ఫిబ్రవరి 22. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలోని పలువురి వివాహాలు ఆదివారంనాడు వేరువేరు ప్రాంతాలలో జరిగాయి. ఈ వివాహ వేడుకలకు ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ పార్టీ నాయకులతో కలిసి, హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, వధూవరులకు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....

# విద్యార్థులలో పరీక్షల భయాన్ని తొలగించేందుకే టాలెంట్ టెస్టులు

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజు...







**ఆలేరు ఫిబ్రవరి 22. (అఖండభూమి న్యూస్):** విద్యార్థులకు పరీక్షల పట్ల ఉన్న భయాన్ని తొలగించి, పోటీ పరీక్షలలో రాకుదేమించేందుకు టాలెంట్ టెస్టులు ఎంతగానో దోహదపడతాయని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు అన్నారు. ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన టాలెంట్ టెస్ట్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులలో మానసిక ఒత్తిడి ని తొలగించి, పదవ తరగతి పరీక్షలు రాసేందుకు ఈ టెస్టులు దోహదపడతాయని ఆశభావన వ్యక్తం చేశారు. విద్యార్థులు దాగివున్న సృజనాత్మక శక్తిని వెలికి తీయడం కోసం ఇలాంటి టాలెంట్ టెస్టులు నిత్యం నిర్వహించాలని నిర్వాహకులను సూచించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా మాజీ నాయకులు బొమ్మకంటి బాలరాజు, ఎస్ఎఫ్ఐ పూర్వపు నాయకులు దాసి శంకర్, విఆర్ కళాశాల ప్రిన్సిపల్ నాలం అయ్యప్ప, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కాసుల నరేష్, ఉపాధ్యక్షులు మద్దెల సాయి, నాయకులు గణేష్, కంతి రాజ్ కుమార్, కందుల నాగరాజు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు....

# కౌన్సిలర్ జ్యోతిని సన్మానించిన టీఎస్ యుటిఎఫ్



**జనగామ ఫిబ్రవరి 22. (అఖండభూమి న్యూస్):** జనగామ జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలో గల మూడో వార్డు కౌన్సిలర్ గా విజయం సాధించిన బూడిద జ్యోతి గోపి నీ ఆదివారం నాడు టీఎస్ యుటిఎఫ్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాలతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పి చంద్రశేఖర రావు, ప్రధాన కార్యదర్శి వెంకటేష్ మాధురి, నాయకులు బిర్రు ఉప్పలయ్య, రుద్రోజు మహేష్, తదితరులు పాల్గొన్నారు....

# శాంతి కుమార్ మరణం తీరని లోటు



**భువనగిరి ఫిబ్రవరి 22. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రానికి చెందిన బిఎస్పీ రాష్ట్ర నాయకులు బట్టు రామచంద్రయ్య కుమారుడు శాంతి కుమార్ మరణించిన విషయం తెలుసుకున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జహంగీర్ పార్టీ నాయకులతో కలిసి శాంతి కుమార్ నివాసానికి వెళ్లి, ఆయన పార్థివ దేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి కుమార్ మరణం తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొండమడుగు నరసింహ, టి డబ్ల్యూ జేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కొలుపుల వివేకానంద, తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ బ్యాట్లను క్రీడాకారులకు అందించిన జస్వంత్



**రాజపేట ఫిబ్రవరి 22. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల కేంద్రంలో ఆదివారం నాడు ఉదయం కాలినడక అసోసియేషన్ క్రీడాకారులకు మాజీ ఎంపీటీసీ సభ్యులు ఎర్ర గోకుల జస్వంత్ క్రికెట్ బ్యాట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు క్రీడలలో రాణించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఉదయం కాలినడక క్రీడాకారులు జస్వంత్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# వడ్డెరల సంక్షేమానికి కృషి

ఏపీ వడ్డెర కార్పోరేషన్ రాష్ట్ర ఛైర్మన్ మల్లెల ఈశ్వరరావు పిలుపు..









**వెల్దుర్తి ఫిబ్రవరి 22 (అఖండ భూమి న్యూస్):** ఆదివారం స్థానిక పాతబస్టాండులో వడ్డెర సంఘం మండల ప్రతినిధులు వడ్డెర మండల సంఘం నాయకుడు వడ్డే అశోక్ కుమార్ , మండల అధ్యక్షుడు వడ్డేమహేశ్ ఆధ్వర్యంలో వడ్డెర కులస్తుల సమస్యల సాధనకై సమావేశం జరిగింది. హాజరైన అతిధులుముందుగా వడ్డె ఓబన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మల్లెల ఈశ్వరరావు మాట్లాడుతూ వడ్డెరలకు ప్రాధాన్యత ఇచ్చింది, బీసీలైన తమ సంక్షేమానికి పాటు పడుతున్నది టీడీపీ ప్రభుత్వమేనన్నారు. డైరెక్టర్లు తమ్మిశెట్టి రమాదేవి, జరిపిటి మహాలక్ష్మి మాట్లాడుతూ వడ్డెరలు తమ పిల్లలను బాగా చదివించుకోవాలని, అన్ని రంగాలలో మహిళలకు సముచిత స్థానం కల్పించాలని కోరారు. హాజరైన కర్నూలు, నంద్యాల జిల్లా వడ్డెర సంఘాల నాయకులు మాట్లాడుతూ ముక్తకంఠంగా వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలన్న డిమాండ్ను కార్పొరేషన్ ప్రతినిధుల ముందుంచారు. వడ్డెరలకు ప్రత్యేక పింఛన్, కులవృత్తి ప్రోత్సాహకాలు అందించాలని డిమాండ్ చేశారు. కర్నూలు జిల్లా వడ్డెర సంఘం నాయకులు తిరుపాలు బాబు , మండల నాయకులు, మాజీ సర్పంచ్ నర్సాపురం రాముడు, సుధాకర్ రాజు ఈశ్వర్ అయ్యా, బ్యాండ్ మదిలేటి, ఎల్బండ యాగంటి,మాజీ ఎంపిటిసి గోపాల్, ఎల్లాగి ,రాము, జరపాటి శివ ,వడ్డెర సంఘం నాయకులు, కార్యకర్తలు, జిల్లా వడ్డెర సంఘం నాయకులు పాల్గొన్నారు పాల్గొన్నారు. అనంతరం హనుమాన్ జంక్షన్ సర్కిల్లో ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ఎస్ ఐ టి అనిల్ కుమార్.



**( రేపల్లె నియోజకవర్గ ఇంచార్జ్: సిహెచ్ రాంబాబు. చెరుకుపల్లి, ఫిబ్రవరి 22 (అఖండ భూమి న్యూస్):** రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం సాయంత్రం కావూరు. జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల వద్ద ప్రధాన రహదారిపై చోటుచేసుకుంది. ఎస్సై టి అనిల్ కుమార్ వివరాలు ప్రకారం తుమ్మలపాలెం పంచాయతీ జొన్నలగడ్డ వారి పాలెం గ్రామానికి చెందిన మొవ్వ ముత్యాలరావు (47) తండ్రి బసవయ్య బాపట్ల నుంచి జొన్నలగడ్డ వారి పాలెం వెళుతుండగా చెరుకుపల్లి నుండి బాపట్ల వైపు వెళ్తున్న కారు వేగంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ముత్యాలరావు అక్కడికక్కడే మృతిచెందాడు. నేషనల్ హైవే నుండి తన గ్రామం వైపు మోటార్ బైక్ పై టర్న్ అవుతుండగా వాహనం ఢీ కొనడం జరిగింది. మరొక రెండు నిమిషాల్లో తన ఇంటికి చేరుకుంటాడు అనుకున్న సమయంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం స్థానికులను తీవ్రంగా కలచివేసింది. మృతుడికి భార్య, కుమారుడు ,కుమార్తె ఉన్నారు. కుటుంబ పెద్ద రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో కుటుంబ సభ్యుల రోధన స్థానికులను సైతం చలింప చేసింది. జరిగిన ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అనిల్ కుమార్ తెలిపారు.

## డాలర్లకు భారీ డిమాండ్ ఆల్‌టైమ్ కనిష్ఠానికి రూపీ విలువ

84.88 వద్దకు పతనం

మరో 5 పైసలు క్షీణించిన విలువ



డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ అంతకంతకూ పడిపోతూనే ఉన్నది. గురువారం మరో 5 పైసలు దిగజారి ఫారెక్స్ మార్కెట్‌లో ఆల్‌టైమ్ కనిష్ఠాన్ని తాకుతూ 84.88 వద్దకు క్షీణించింది. అంతర్జాతీయంగా ముడి చమురు ధరల్లో పెరుగుదల, విదేశీ పెట్టుబడుల ఉపసంహరణలు, దేశీయ స్టాక్ మార్కెట్ల నష్టాలు.. రూపీని ఒత్తిడికి గురిచేశాయి. ఈ క్రమంలోనే విదేశీ బ్యాంకులు, దిగుమతిదారుల నుంచి డాలర్లకు భారీగా డిమాండ్ కనిపించింది. నిజానికి అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్ట్ ట్రంప్ విజయం సాధించిన దగ్గర్నుంచి కరెన్సీ మార్కెట్‌లో డాలర్ పరుగులు మొదలయ్యాయి. ఇదే సమయంలో ఇతర దేశాల కరెన్సీల పతనం కూడా ఆరంభమైంది. ముఖ్యంగా ఆసియా దేశాల్లోని అన్ని కరెన్సీల విలువ క్రమేణా పడిపోతున్నదని ఫారెక్స్ ట్రేడర్లు గుర్తుచేస్తున్నారు. బ్రిక్ (బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా) సభ్య దేశాలపై 100 శాతం సుంకాల పెంపు ఉంటుందని ట్రంప్ హెచ్చరించడమే కారణం అంటున్నారు.

**మూడు రోజుల్లో 27 పైసలు..**

గడిచిన 4 రోజుల్లో 3 రోజులూ రూపీ నష్టాలకే పరిమితమైంది. మిగతా ఆ ఒక్కరోజు ఎక్కడిదక్కడే ఉన్నది. ఇక ఈ మూడు రోజుల ట్రేడింగ్‌లో డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ 27 పైసలు కోల్పోవడం గమనార్హం. సోమవారం ఒక్కరోజే 20 పైసలు క్షీణించగా, బుధ, గురువారాల్లో మరో 7 పైసలు పతనమైంది. భారతీయ క్యాపిటల్ మార్కెట్ల నుంచి తరలిపోతున్న విదేశీ పెట్టుబడులు సైతం మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీస్తున్నట్టు ఫారెక్స్ ట్రేడర్లు చెప్తున్నారు. మరోవైపు కరిగిపోతున్న దేశంలోని ఫారెక్స్ రిజర్వులు సైతం పరిస్థితుల్ని మరింతగా దిగజార్చుతున్నాయి. ఈ ఏడాది సెప్టెంబర్ 28న 704.885 బిలియన్ డాలర్లతో ఆల్‌టైమ్ హైలో ఉన్న ఫారెక్స్ రిజర్వులు.. గత నెల 22న 656.582 బిలియన్ డాలర్లకు క్షీణించాయి. దాదాపు రెండు నెలల్లో 48.30 బిలియన్ డాలర్లు హరించుకుపోయాయి.

**ఇట్లయితే ఎదురు దెబ్బే...**

జీడీపీ వృద్ధిరేటు పతనం.. రూపాయి మారకం విలువ క్షీణత.. పెట్టుబడుల ఉపసంహరణలు.. దేశంలో ప్రమాద ఘంటికల్నే మోగిస్తున్నాయి. రూపాయి నష్టాలు.. దేశీయ దిగుమతుల్ని భారం చేస్తుండగా, ద్రవ్యోల్బణాన్ని కూడా ఎగదోస్తున్నది. ఇప్పటికే ఆర్బీఐ వడ్డీరేట్లను గరిష్ఠ స్థాయిల్లోనే ఉంచుతున్నది. ఇప్పుడు రూపీ తీరు.. ఇకపైనా వడ్డీరేట్ల కోతలకు వీల్లేకుండా చేస్తున్నది. ఇదే జరిగితే ఆయా రంగాల్లో వృద్ధి క్షీణించినట్లే.

## పడకేసిన పారిశ్రామికోత్పత్తి

## అక్టోబర్‌లో 3.5 శాతానికే పరిమితమైన వృద్ధి




దేశీయ పారిశ్రామిక రంగం మళ్లీ పడకేసింది. గనులు, విద్యుత్, తయారీ రంగాలు నిరాశాజనక పనితీరు కనబర్చడంతో అక్టోబర్ నెలలో పారిశ్రామిక వృద్ధి 3.5 శాతానికి పరిమితమైంది. క్రితం ఏడాది ఇదే నెలలో నమోదైన 11.9 శాతంతో పోలిస్తే భారీగా తగ్గినట్లు కేంద్ర గణాంకాల మంత్రిత్వ శాఖ తాజాగా వెల్లడించింది. దేశవ్యాప్తంగా గనుల్లో ఉత్పత్తి గణనీయంగా పడిపోవడంతో మొత్తం పారిశ్రామిక ప్రగతిపై ప్రతికూల ప్రభావం చూపింది. క్రితం ఏడాది ఇదే నెలలో 13.1 శాతం వృద్ధిని నమోదు చేసుకున్న గనుల రంగం అక్టోబర్ నెలకుగాను 0.9 శాతానికి పరిమితమైంది. అలాగే తయారీ రంగం కూడా 10.6 శాతం నుంచి 4.1 శాతానికి పరిమితమైంది. దీంతోపాటు విద్యుత్ ఉత్పత్తి కూడా 20.4 శాతం నుంచి 2 శాతానికి పడిపోయింది. 2023 అక్టోబర్ నెలలో 21.7 శాతం వృద్ధిని నమోదు చేసుకున్న క్యాపిటల్ గూడ్స్ రంగం ఈసారికిగాను 3.1 శాతానికి పరిమితమైంది. కన్స్యూమర్ నాన్-డ్యూరబుల్ రంగ వృద్ధి 2.7 శాతానికి పరిమితమైంది. క్రితం ఏడాది ఇది 9.3 శాతంగా నమోదైంది. కానీ, వినియోగదారుల మన్నికైన వస్తువుల ఉత్పత్తి విభాగం 5.9 శాతం వృద్ధిని కనబరిచింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-అక్టోబర్ మధ్యకాలంలో పారిశ్రామిక వృద్ధి 4 శాతంగా నమోదైంది. క్రితం ఏడాది ఇది 7 శాతంగా ఉన్నది.

**శాంతించిన ధరల సూచీ...**

గత కొన్ని నెలలుగా రికార్డు స్థాయిలో దూసుకుపోయిన ధరల సూచీ ఎట్టకేలకు శాంతించింది. నవంబర్ నెలలకుగాను రిటైల్ ద్రవ్యోల్బణం 5.48 శాతంగా నమోదైంది. అక్టోబర్ నెలలో నమోదైన 6.21 శాతంతో పోలిస్తే తగ్గుముఖం పట్టింది. ఆహార పదార్థాలు తగ్గుముఖం పట్టడం, ముఖ్యంగా కూరగాయలు చౌక కావడం వల్లనే రిటైల్ ధరల సూచీ తగ్గుముఖం పట్టిందని కేంద్రం తాజాగా వెల్లడించింది. ఆహార పదార్థాల ధరల సూచీ 9.04 శాతానికి తగ్గింది. క్రితం ఏడాది ఇదే నెలలో నమోదైన 8.70 శాతంతో పోలిస్తే పెరగగా, అక్టోబర్‌లో నమోదైన 10.87 శాతంతో పోలిస్తే భారీగా తగ్గింది.

## రిటైల్ ద్రవ్యోల్బణంలో కాసింత రిలీఫ్


## ఆహార ఉత్పత్తుల ధరల తగ్గుదల ఎఫెక్ట్



అక్టోబర్ నెలతో పోలిస్తే నవంబర్ నెలలో రిటైల్ ద్రవ్యోల్బణం కాస్త రిలీఫ్ ఇచ్చింది. అక్టోబర్‌లో 6.21 శాతంగా ఉన్న చిల్లర ద్రవ్యోల్బణం.. నవంబర్ నెలలో 5.48 శాతానికి దిగి వచ్చింది. ఆహార వస్తువులు, ప్రధానంగా కూరగాయల ధరలు తగ్గడం వల్లే నవంబర్ రిటైల్ ద్రవ్యోల్బణం తగ్గిందని కేంద్ర ప్రభుత్వ సంస్థ నేషనల్ స్టాటిస్టిక్స్ ఆఫీస్ (ఎన్ఎస్ఓ) విడుదల చేసిన వినియోగదారుల ధరల సూచీ (సీపీఐ) పేర్కొంది. అక్టోబర్ నెలలో ఉన్న 10.87 శాతంగా ఆహార ద్రవ్యోల్బణం.. నవంబర్‌లో 9.04 శాతానికి దిగి వచ్చింది. గతేడాది నవంబర్ నెలలో 8.70 శాతంగా ఆహార ద్రవ్యోల్బణం నమోదైంది. కూరగాయలు, పప్పులు-పప్పు అనుబంధ ఉత్పత్తులు, చక్కెర, ఫలాలు, కోడిగుడ్లు, పాలు-పాల ఉత్పత్తులు, మసాలా దినుసులు, కమ్యూనికేషన్స్, రవాణా, పర్సనల్ కేర్ వస్తువుల ధరలు గణనీయంగా తగ్గాయని ఎన్ఎస్ఓ తెలిపింది. గత జూలై-ఆగస్టుల్లో 3.6 శాతంగా ఉన్న రిటైల్ ద్రవ్యోల్బణం.. సెప్టెంబర్ నెలలో 5.5, అక్టోబర్ కల్లా 6.2 శాతానికి చేరుకున్నది. గతేడాది సెప్టెంబర్ ద్రవ్యోల్బణం కంటే 2024 అక్టోబర్ ద్రవ్యోల్బణం చాలా ఎక్కువ. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యోల్బణం 4.8 నుంచి 4.5 శాతానికి తగ్గుతుందని గత వారం ఆర్బీఐ అంచనా వేసింది. అయితే డిసెంబర్ త్రైమాసికంలో ఆహార వస్తువుల ధరలు పెరగకుండా ఉండాలంటే ఆహార వస్తువులపై ధరల ఒత్తిళ్లను నియంత్రించాలని నిపుణులు సూచిస్తున్నారు.

# ఎమ్మెల్యే వాసు సమక్షంలో పరస్పర అవగాహనతో స్థల మార్పిడి

**రాజమండ్రి ఫిబ్రవరి 22 (అఖండ భూమి న్యూస్) :** ఎన్నో సంవత్సరాలుగా వివాదంలో ఉన్న స్థల సమస్య పరిష్కారం సానుకూలంగా ఇరువురి పరస్పర అవగాహనతో శాంతియుతంగా శాసనసభ్యులు వాసు సమక్షంలో పూర్తి అవడం శుభ పరిణామం. ఉత్తరాది మఠ మరియు వేణుగోపాలస్వామి ఆలయానికి సంబంధించిన ఇరువురి స్థలాలను అభివృద్ధి దృష్టిలోపెట్టుకుని మార్పులు చేసుకుంటూ సంబంధిత అధికారిక అగ్రిమెంట్ పత్రాలను ఎమ్మెల్యే సమక్షంలో రెండు సంస్థల ప్రతినిధులు మార్పులు చేసుకోవడం రాజమండ్రి ఆధ్యాత్మిక చరిత్రలో ఒక మైలురాయిగా ప్రస్తావించవచ్చును. దేశమంతా ఉ త్తరాది మఠాధిపతులు శ్రీ సత్యాత్మ తీర్థ స్వామీజీ 53వ జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా జరుగుతున్న తరుణంలో రాజమండ్రి వేదికగా మఠానికి ఎంతో ఉపకారం చేయడానికి ముందుకు వచ్చిన శాసనసభ్యులు వాసు ను ప్రత్యేకంగా అభినందించడమే కాక స్వామీజీ ఆశీస్సులను వీడియో కాల్ ద్వారా ఎమ్మెల్యేకు మరియు భక్తులకు అందించే ఘట్టం అపూర్వం, శనివారం సాయంత్రం మఠ ప్రాంగణంలో కోలాహల వాతావరణం లో ఈ కార్యక్రమాన్ని ఉత్తరాది మఠాధికారి సుధా పండితులు విజయ సింహాచార్ విజయవంతంగా నిర్వహించారు. ఎండోమెంట్స్ కమిషనర్ రామచంద్ర మోహన్ విశేష కృషితో ఈ కార్యం సుసాధ్యమైందని పండిత విజయ సింహాచార్ ధన్యవాదాలు తెలుపుకున్నారు. వేణుగోపాల స్వామి ఆలయ కార్యనిర్వహణాధికారి తో పాటు అర్చక బృందం ఈ కార్యక్రమంలో పాల్గొని భగవంతుని మరియు భక్తుల పట్ల ఉన్న భక్తి భావాన్ని చాటుకున్నారు. వేణుగోపాల స్వామి గుడికి మరియు ఉత్తరాది మఠానికి ఆధ్యాత్మిక పరంగా మంచి జరగాలన్నదే తమ అభిమతం అని శాసనసభ్యులు వాసు ప్రస్తావించారు. రానున్న గోదావరి పుష్కరాలు కాలంలో ఇరు



ఆధ్యాత్మిక సంస్థలు భక్తులకు విశేష సేవలను అందించి రాజమండ్రి నగర గౌరవ ప్రతిష్టలను ఇనుమడింప చేయాలన్న ఆకాంక్షను వ్యక్తం చేశారు. మఠ పున నిర్మాణ కార్యక్రమానికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే వాసు చెప్పారు. అందరికీ మంచి జరగాలన్న ఆకాంక్షతో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని శ్రీ వేణుగోపాల స్వామిని ఎమ్మెల్యే ప్రార్థించారు మఠాలు ఆలయాల పరిరక్షణకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అధిక ప్రాధాన్యిస్తుందని ఆయన స్పష్టం చేశారు. రాజమండ్రి వంటి ఎంతో చరిత్ర కలిగిన ఆధ్యాత్మిక నగరంలో ఇటువంటి సంస్థలు ఉండటం అదృష్టంగా భావిస్తున్నామని ఎమ్మెల్యే అభిప్రాయం వ్యక్తం చేశారు.

శాసన సభ్యులు వాసు కు మఠం తరపున సుధా పండితులు విజయ సింహాచార్ వేదమంత్రాలతో స్వాగతం పలుకగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి, శ్రీసత్యాధీశులు, శ్రీసత్యజ్ఞాన గురువుల మూలబ్రందావనాల విశేషాలను ఆయనకు వివరించి శేష వస్త్రాన్ని అందజేసి ఆశీర్వదించారు. కార్యక్రమంలో కాకుల వరపుభరణి కుమార్, వారు రమణారావు, చట్టి హనుమంతరావు, రాచూరి కళ్యాణ్ చక్రవర్తి కందాలం జయరామారావు, సారంగి ఆదిత్య , కందాల నరసింహారావు, కృష్ణ ద్వైపాయెన, గోపాల స్వామి ఆలయ ట్రస్టు సభ్యులు, అర్చకులు కిరణ్ ఆచారి కార్య నిర్వహణ అధికారి తో పాటు పలువురు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమి అక్రమ దందా

# 9 ఎకరాలు కబ్జా చేసిన అక్రమార్కుడు





**వెల్దుర్తి (కర్నూలు జిల్లా) ఫిబ్రవరి 22 (అఖండ భూమి న్యూస్) :** ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన ఉదాంతం ఆదివారం చోటుచేసుకుంది. మండల పరిధిలోని రామళ్లకోట గ్రామ పోలిమేరలో ఉన్న బందానిగుట్ట (బొగం దాని గుట్ట)పై ప్రభుత్వ భూమి అక్రమార్కుడు కబ్జా చేశాడు. ఈ ఉదాంతం మండలంలో కలకలం రేపుతోంది. సర్వే నంబర్ 23లో మొత్తం 3185 ఎకరాల ఏ, డబ్ల్యూ ల్యాండ్ (ప్రభుత్వ భూమి) ఉన్నట్లు రెవెన్యూ రికార్డులు చెబుతున్నాయి. ఆ సర్వే నంబరులో గతంలో వల్లె వెంకటలక్ష్మమ్మ వైస్ఆఫ్ ముసలన్న పేరుతో 188 ఎకరాలకు డి.సి. పట్టా మంజూరు కాగా, మరో ఇద్దరు రైతులు కొంత భూమిని ఆక్రమించినట్లు సమాచారం. మిగిలిన భూమి ప్రభుత్వ ఆధీనంలోనే ఉన్నట్లు అధికారిక రికార్డులు వెల్లడిస్తున్నాయి.

**రాత్రికి రాత్రే గుట్ట చదును**

గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ఎలాంటి అనుమతులు లేకుండా హిటాచి, ట్రాక్టర్ల సహాయంతో శనివారం రాత్రి నుంచే పనులు ప్రారంభించినట్లు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. గుట్టపై ఉన్న భారీ బండరాళ్లను తొలగించి దాదాపు 9 ఎకరాలకు పైగా భూమిని చదునుచేసినట్లు తెలిసింది. ఇంకా సమీపంలోని ఒక రైతు పొలంలో హిటాచి యంత్రాలతో గుంత తవ్వించి, ఆ మట్టిని ట్రాక్టర్ల ద్వారా ప్రభుత్వ భూమిలోకి తరలించి చదును చేయించేందుకు ప్రయత్నించినట్లు సమాచారం. విషయం తెలుసుకున్న రైతు అడ్డుకోవడంతో గ్రామ పెద్దల మధ్య పంచాయతీ జరిగి గుంతను పూడ్చివేస్తామని హామీ ఇచ్చినట్లు గ్రామస్తులు చెబుతున్నారు.

**అధికారుల నిర్లక్ష్యమా?**

గ్రామ విఆర్వోకు విషయం తెలియడంతో గ్రామసేవకులను అక్కడికి పంపించి పనులు తాత్కాలికంగా ఆపివేసినట్లు తెలుస్తోంది. అయితే హిటాచి, ట్రాక్టర్లు అక్కడి నుంచి తొలగించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. భూమిలేని నిరుపేద రైతులు భూమి కోసం దరఖాస్తు చేసుకుంటే జిల్లా అధికారుల అనుమతితో భూపంపిణీ కార్యక్రమంలో భాగంగా 2 నుండి 3 ఎకరాలు మాత్రమే కేటాయిస్తారు. ఇక్కడ మాత్రం దాదాపు 9 ఎకరాలకు పైగా ఆక్రమించేందుకు సిద్ధపడడం వెనుక ఎవరి ప్రోత్సాహం ఉందనే ప్రశ్నలు గ్రామస్థులలో తలెత్తుతున్నాయి.

**విఆర్వో వివరణ**

ఈ ఘటనపై గ్రామ విఆర్వో వెంకటేశ్వర్లు వివరణ కోరగా, "సర్వే నంబర్ 23లో ప్రభుత్వ భూమిలో ఎలాంటి అనుమతులు ఇవ్వలేదు. గ్రామసేవకుల ద్వారా విషయం తెలుసుకున్నాను. గుంత వెంకటేశ్వర్లు పనులు చేయిస్తున్నట్లు సమాచారం వచ్చింది. పై అధికారులకు నివేదించాం. పనులు ఆపివేయించాం" అని తెలిపారు.

**చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్**

ప్రభుత్వ భూమిని రక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని గ్రామస్థులు అంటున్నారు. ఇతర రైతు పొలం నుండి మట్టిని అక్రమంగా తరలించిన ఆరోపణలపై కూడా విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా, మండల రెవెన్యూ అధికారులు స్పందించి ప్రభుత్వ భూమిని కాపాడి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# కేవలం రూ.50 పెట్టుబడితో చేతికి రూ.35 లక్షలు అద్భుతమైన ప్లాన్!

ప్రజలు తమ డబ్బును సురక్షితమైన, మెరుగైన రాబడి పథకాలలో పెట్టుబడి పెట్టవచ్చు. పోస్ట్ ఆఫీస్ అటువంటి పథకం గ్రామ సురక్ష యోజన. ఈ పథకంలో మీరు రోజుకు కేవలం.. ఇండియా పోస్ట్ ఆఫీస్ అనేక రకాల పొదుపు పథకాలను నిర్వహిస్తోంది. పోస్టాఫీసు పథకాల్లో పెట్టుబడి పెట్టి లక్షలాది మంది మంచి రాబడులు పొందుతున్నారు. అందుకే ప్రజలు పోస్టాఫీసు పథకాల్లో డబ్బును పెట్టుబడి పెడతారు. పోస్టాఫీసులో డబ్బు పెట్టుబడి పెట్టడం రిస్క్ ఫ్రీగా పరిగణిస్తారు.

ఇండియా పోస్ట్ ఆఫీస్ అనేక రకాల పొదుపు పథకాలను నిర్వహిస్తోంది. పోస్టాఫీసు పథకాల్లో పెట్టుబడి పెట్టి లక్షలాది మంది మంచి రాబడులు పొందుతున్నారు. అందుకే ప్రజలు పోస్టాఫీసు పథకాల్లో డబ్బును పెట్టుబడి పెడతారు. పోస్టాఫీసులో డబ్బు పెట్టుబడి పెట్టడం రిస్క్ ఫ్రీగా పరిగణిస్తారు.

**1 / 5**

ప్రజలు తమ డబ్బును సురక్షితమైన, మెరుగైన రాబడి పథకాలలో పెట్టుబడి పెట్టవచ్చు. పోస్ట్ ఆఫీస్ అటువంటి పథకం గ్రామ సురక్ష యోజన. ఈ పథకంలో మీరు రోజుకు కేవలం రూ. 50 ఆదా చేయడం ద్వారా రూ. 35 లక్షల రాబడిని పొందవచ్చు. ప్రజలు తమ డబ్బును సురక్షితమైన, మెరుగైన రాబడి పథకాలలో పెట్టుబడి పెట్టవచ్చు. పోస్ట్ ఆఫీస్ అటువంటి పథకం గ్రామ సురక్ష యోజన. ఈ పథకంలో మీరు రోజుకు కేవలం రూ. 50 ఆదా చేయడం ద్వారా రూ. 35 లక్షల రాబడిని పొందవచ్చు.


**2 / 5**

గ్రామ్ సురక్ష యోజన గ్రామీణ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ పథకంలో ఒక భాగం. ఈ బీమా పాలసీ దేశంలోని గ్రామీణ ప్రజల కోసం 1995 సంవత్సరంలో ప్రారంభించారు. గ్రామ్ సురక్ష యోజన గ్రామీణ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ పథకంలో ఒక భాగం. ఈ బీమా పాలసీ దేశంలోని గ్రామీణ ప్రజల కోసం 1995 సంవత్సరంలో ప్రారంభించారు.

**3 / 5**

గ్రామ సురక్ష యోజనలో 19 నుండి 55 సంవత్సరాల మధ్య ఉన్నవారు పెట్టుబడి పెట్టవచ్చు. ఈ పథకంలో 10 వేల రూపాయల నుండి 10 లక్షల రూపాయల వరకు పెట్టుబడి పెట్టవచ్చు. ప్రీమియం చెల్లించడానికి అనేక ఎంపికలు అందుబాటులో ఉన్నాయి. గ్రామ సురక్ష యోజనలో 19 నుండి 55 సంవత్సరాల మధ్య ఉన్నవారు పెట్టుబడి పెట్టవచ్చు. ఈ పథకంలో 10 వేల రూపాయల నుండి 10 లక్షల రూపాయల వరకు పెట్టుబడి పెట్టవచ్చు. ప్రీమియం చెల్లించడానికి అనేక ఎంపికలు అందుబాటులో ఉన్నాయి.





**4 / 5**

మీరు ప్రీమియంను నెలవారీ, త్రైమాసికం, అర్ధ సంవత్సరం, వార్షికంగా చెల్లించవచ్చు. గ్రామ సురక్ష యోజన గురించి అందించిన సమాచారం ప్రకారం, ఈ పథకంలో ఒక వ్యక్తి నెలకు రూ. 1,515 అంటే రోజుకు కేవలం రూ. 50 పెట్టుబడి పెడితే,




అతను రూ. 35 లక్షల వరకు పొందవచ్చు. మీరు 19 సంవత్సరాల వయస్సులో గ్రామ సురక్ష యోజనను కొనుగోలు చేస్తే, 60

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559